చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





**చంద్రన్న.. మాటంటే మాటే!**

తలారి గంగమ్మ, కవిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం

4

**'వస్తున్నా మీకోసం' పాదయాత్రకు 12ఏళ్లు పూర్తి**

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు

8

# 2029 నాటికి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్



- చెత్తపన్నును రద్దు చేస్తున్నాం
- పచ్చదనం ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి
- పుట్టిన రోజున ఓ చెట్టు పెట్టండి
- ఆరోగ్యాన్ని కాపాడేది స్వచ్ఛ సేవకులే..
- వారిని గౌరవించడం మన విధి
- 2025 డిసెంబర్ నాటికి బందరు పోర్టు
- గత పాలకుల నిర్లక్ష్యంతోనే పనులు ఆలస్యం
- గాంధీ సిద్ధాంతాలు భావితరాలకు ఆదర్శం...
- ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దాం
- పింగళి వెంకయ్య పేరిట మెడికల కళాశాల
- ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- స్వచ్ఛతా హీ సేవను ఆరంభించిన ముఖ్యమంత్రి
- పారిశుధ్య కార్మికులను సత్కరించిన చంద్రబాబు



*2029నాటికి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణ మన లక్ష్యం కావాలి. పచ్చని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ప్రజలు ముందుకు రావాలి. పండుగలు పబ్బాలకో.. పుట్టినరోజునాడో ప్రతిఒక్కరూ ఒక చెట్టును పెట్టాలన్న నియమం పెట్టుకోండి. మనం ఆరోగ్యంగా ఉన్నామన్నా.. శుభ్రమైన రోడ్లపై తిరుగుతున్నామన్నా -పారిశుధ్య కార్మికులే కారణం. వారిని తక్కువచేసి చోడొద్దు. వాళ్లు అందిస్తున్న సేవలను దృష్టిలో పెట్టుకుని.. వాళ్లను గౌరవించడం మన విధి. జాతీయోద్యమంలో దేశాన్ని కదిలించిన మహాత్మాగాంధీకి జెండాను అందించిన పింగళి వెంకయ్య ఈ ప్రాంతంవారే. ఆయన సేవలకు చిహ్నంగా వెంకయ్య పేరిట మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం ప్రజల నెత్తిన బలవంతంగా రుద్దిన చెత్త పన్ను ఇకపై ఉండదు. వచ్చే కేబినెట్‌లో చర్చించి చెత్త పన్నును రద్దు చేస్తాం. 2025 నాటికి బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. రాష్ట్రంలో అభివృద్ధికి విఘాతం కలిగించిన, కలిగిస్తోన్న రాజకీయ నేరస్తులను ఉపేక్షించేది లేదు. తగురీతిన శిక్షిస్తాం.*

*- స్వచ్ఛతా హీ సేవలో సీఎం చంద్రబాబు.*

2 లో

## చెత్తపన్ను రద్దు

కేబినెట్‌లో ప్రతిపాదించి ఆమోదిస్తాం: సీఎం

3 లో

## 2025కి బందరు పోర్టు పూర్తి

- పనులు వేగవంతం చేస్తాం
- అవసరం మేరకు అదనపు భూమినీ ఇస్తాం
- మచిలీపట్నం అభివృద్ధికి పోర్టు దోహదం
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- బందరు పోర్టును పరిశీలించిన సీఎం

- వివరాలు 4 లో..

## పారా క్రీడల అభివృద్ధికి చర్యలు

- మంత్రి లోకేష్ హామీ
- పారా ఒలంపిక్స్‌లో అద్భుత ప్రతిభ కనబరచిన షేక్ అర్షద్‌కు అభినందన

- వివరాలు 7 లో..

## పదవికి వన్నె తీసుకురావాలి

శాప్ చైర్మన్ రవినాయుడికి భువనమ్మ ఆశీర్వాదాలు

- వివరాలు 6 లో..

## జోగి రమేష్ బంధువులమంటూ ఎక్స్‌కవేటర్ గుంజుకున్నారు



- ఉద్యోగం పేరుతో రూ. లక్ష వసూలు చేసి మోసం
- నకిలీ దస్తావేజులతో స్థలం కబ్జా
- మంత్రి నారా లోకేష్ 39వ రోజు ప్రజాదర్బార్‌లో విన్నపాలు
- అధైర్యపడొద్దు, అండగా ఉంటామంటూ మంత్రి భరోసా

5 లో

## 'కాల్'నాగుల భరతం పడతాం



- హెూం మంత్రి అనిత స్పష్టీకరణ
- దసరా ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ఠ భద్రత
- 'ఫ్రెండ్లీ పోలీసింగ్' ప్రభుత్వ లక్ష్యం
- విజయవాడ వరదల సమయంలో భద్రత బలగాల కృషి ప్రశంసనీయం
- ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్న హెూం మంత్రి

8 లో

## శ్రీవారిని దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

- ప్రాయశ్చిత్త దీక్ష విరమణ
- స్వామి వారికి ప్రత్యేక పూజలు
- శ్రీవారి పాదాల చెంత వారాహి డిక్లరేషన్
- మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన కేంద్రం పరిశీలన
- దర్శనానికి ముందు కుమార్తెతో డిక్లరేషన్ ఇప్పించిన పవన్



- వివరాలు 9 లో..

## వంశధార రెండో దశ పూర్తి చేస్తాం

- ఎడమ కాలువ ఆధునీకరిస్తాం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు ఉద్ఘాటన
- వంశధార ప్రాజెక్టు రూప-శిల్పి సీఆర్‌ఎం పట్నాయక్ విగ్రహావిష్కరణ



- వివరాలు 6 లో..




# 2029 నాటికి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్

- చెత్తపన్నును రద్దు చేస్తున్నాం
- పచ్చదనం ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి
- పుట్టిన రోజున ఓ చెట్టు పెట్టండి
- ఆరోగ్యాన్ని కాపాడేది స్వచ్ఛ సేవకులే..
- వారిని గౌరవించడం మన విధి
- 2025 డిసెంబర్ నాటికి బందరు పోర్టు
- గత పాలకుల నిర్లక్ష్యంతోనే పనులు ఆలస్యం
- గాంధీ సిద్ధాంతాలు భావితరాలకు ఆదర్శం...
- ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దాం
- పింగళి వెంకయ్య పేరిట మెడికల కళాశాల
- ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- స్వచ్ఛతా హీ సేవను ఆరంభించిన ముఖ్యమంత్రి
- పారిశుధ్య కార్మికులను సత్కరించిన చంద్రబాబు



మచిలీపట్నం (చైతన్య రథం): ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సేవకులుగా మారి 2029నాటికి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనకు సంకల్పం తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌ను ఆశయంగా పెట్టుకుని అందరూ ముందుకు రావాలన్నారు. 'పారిశుధ్య కార్మికులు స్వచ్ఛ సేవకులు. వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి. తక్కువచేసి ఎవరూ మాట్లాడకూడదు.మనం ఆరోగ్యంగా ఉన్నామన్నా,శుభ్ర మైన రోడ్లపై తిరుగుతున్నామన్నా దానికి కారణమైన పారిశుధ్య కార్మికులే. వారి సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. వరద సమయంలో పారిశుద్ధ్య కార్మి కుల సేవలు మర్చిపోలేం. మనం చేసే మంచి పనే ఎప్పుడూ శాశ్వతంగా ఉంటుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మికులను ప్రశంసించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం మచిలీ పట్నంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. తొలుత ఆ ప్రాంతంలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులతో కలిసి చెత్త ను ఊడ్చారు. మచిలీపట్నంలోని డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో కూర్చుని స్వయంగా వారికి తేనీటిని అందించి కాసేపు ముచ్చటించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమం లో ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

## పింగళి వెంకయ్య పేరుతో మెడికల్ కాలేజీ నిర్మాణం

'జాతీయోద్యమంలో మహాత్మాగాంధీ దేశాన్ని కదిలించారు. అహింసా పద్ధతిలో పోరాడారు. ఆయన సిద్ధాంతాలు భావితరాలకు ఆదర్శం. గాంధీ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్నామంటే అందుకు కారణం ప్రజాహితమైన ఆలోచనలే. 1919లో గాంధీజీ మొదటిసారి కృష్ణా జిల్లాలో నిర్వహించిన సత్యాగ్రహ సభలో పాల్గొన్నారు. 1921లో అఖిల భారత మహా సభల్లో పాల్గొన్నారు. ఆ సమయంలో ఈ గడ్డపై పుట్టిన పింగళి వెంకయ్య తాను రూపొందించిన జాతీయ జెండాను గాంధీజీకి అందించారు. స్వాతంత్ర్య ఉద్యమం, పోరాటంలో పింగళి వెంకయ్య ముందుండి పోరాడారు. ప్రతి భారతీయుడు సగర్వంగా చెప్పుకునే శక్తినిచ్చిన పింగళి వెంకయ్య ఈ గడ్డపై పుట్టిన వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణం. స్వాతంత్ర్య పోరాటానికి ఊతమిచ్చిన ప్రాంతమిది. ఆంధ్ర జాతీయ కళాశాలలో ఎందరో మహానుభావులు విద్యనభ్యసించారు. కానీ కొందరు స్వార్థపరులు ఆ కాలేజీని కబ్జా చేయాలని చూశారు. మహనీయుల స్ఫూర్తిని కాపాడతాం. ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వ ఆధీనంలో నిర్వహిస్తాం. పింగళి వెంకయ్య పేరుతో మెడికల్ కాలేజీ నిర్మిస్తాం'అని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## రాజకీయ నేరస్తుల ఆటకట్టిస్తా

'గత పాలకుల శాపంతో బుడమేరుకు గండ్లు పడి వరదలు వచ్చాయి. ఎప్పుడూ లేనివిధంగా వరదలు రావడంతో విజయవాడ అతలాకుతలమైంది. లక్షలాది ప్రజలు ఇబ్బంది పడ్డారు. అందుకే వరద ప్రాంతాల్లో పర్యటించి బాధితులను సాధారణ స్థితికి తీసుకొచ్చాం. పారిశుధ్య కార్మికుల సేవల వల్లే వరద ప్రభావిత ప్రాంతాల్లో అంటువ్యాధులు రాలేదు. ఇదే మానవ సేవ అంటే. వరద బాధితులకు ఎవప్పుడూ లేని విధంగా ప్యాకేజీ ప్రకటించి ఇచ్చాం. ఒక్కో ఇంటికి రూ.25వేలు అందించాను. మానవతా దృక్పదంతో ఆలోచించి సాయం అందించాం. పాడైపోయిన ద్విచక్రవాహనాలకు రూ.3వేలు, మిగతా వాహనాలకు రూ.10వేలు అందించాం. బాధితులకు సాయం అందించేందుకు దాతలు పెద్ద ఎత్తున స్పందించారు. రూ.450కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలుగా అందించారు. అనంతపురం జిల్లాలో వైసీపీ నేతలు రథం తగలబెట్టి నెపం మనపై వెయ్యాలని చూశారు. నేరంచేసిన రెండు నిమిషాల్లోనే పట్టుకునే వ్యవస్థ ప్రభుత్వం వద్ద ఉంది. రాముడి తల నరికితే నిందితులను పట్టుకోలేదు. దుర్గమ్మ వెండి సింహాలు మాయం చేసిన వారిపై చర్యలు లేవు. అందుకే రాష్ట్రంలో మళ్లీ అవసరమైన చోటల్లా సీసీ కెమెరాలు ఏర్పాటుచేస్తాం. నేరస్తులు రాజకీయ ముసుగులో ఉంటే ఎదురు దాడి చేస్తారు. అందుకే నేరస్తుల ఆట కట్టిస్తాం' అని సీఎం హెచ్చరించారు.

## నా తల్లి పడిన కష్టం ఏ ఆడబిడ్డా పడకూడదని..

'నా చిన్నతనంలో మా తల్లి వంటగదిలో పడిన కష్టాలు చూశాను. నా తల్లి పడిన కష్టం ఏ ఆడబిడ్డ పడకూడదని ఆలోచించి దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ పథకానికి శ్రీకారం చుట్టాను. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు దీపావళి నుండి 3గ్యాస్ సిలిండర్లు యేటా ఉచితంగా ఇస్తాం. ప్రతి ఇంటికి గ్యాస్, విద్యుత్ అందిస్తాం.2025 మార్చి నాటికి మరుగుదొడ్లు లేని ఇళ్లకు మరుగుదొడ్లు నిర్మిస్తాం. 2027నాటికి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచి నీళ్లిస్తాం. జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం వినియోగించలేదు.మూడేళ్లలో రాష్ట్రంలోని ప్రతిఇంటికీ నీరందే లక్ష్యంతో నా మిత్రుడు పవన్ కళ్యాణ్, నేను కూర్చుని నిర్ణయించి... డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. 2025 నాటికి ప్రతి గ్రామంలో ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం. 2029 నాటికి అవసర మైన చోటల్లా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటుచేస్తాం. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తాం. ప్రతి ఒక్కరూ మీ పుట్టిన రోజు నాడు లేదా శుభకార్యం రోజున ఒక చెట్టు నాటండి. చెట్టు నాటడం మన నాగరికత. రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తాం. అమరావతి రాజధానిని కూడా నిర్మిస్తాం' అని చంద్రబాబు ప్రకటించారు.

## మచిలీపట్నం బీచ్‌కు మహర్దశ

మచిలీపట్నంలో డ్రెయినేజీ 100 శాతం మంచిగా ఉండేలా చేస్తాం. గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేస్తాం. డంపింగ్ యార్డు క్లీన్ చేస్తాం. బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తాం. మచిలీపట్నం బీచ్‌ను స్వదేశీ దర్శనం పథకం కింద అభివృద్ధి చేస్తాం.మత్స్యకారులకు ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తాం. బందరు లడ్డు, రోల్డ్‌గోల్డ్ నగల తయారీ పరిశ్రమను అభివృద్ధి చేస్తాం. ఈ రెండింటి కోసం ఎమ్ఎస్ఎమ్ఈ క్లస్టర్ ఏర్పాటు చేస్తాం. కళంకారీ వస్త్రపరిశ్రమకు న్యాయంచేస్తాం.ఫ్లెక్సీలను కంట్రోల్ చేయడానికి ఏపక్షంగా నిర్ణయం తీసుకోలేను. అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర మన లక్ష్యం. ప్రతిఒక్కరూ ఇంటిపై సోలార్‌ను పెట్టుకుని విద్యుత్ తయారుచేయొచ్చు. వినియోగానికి పోను మిగిలిన విద్యుత్ ప్రభుత్వానికి విక్రయించవచ్చు' అని సీఎం చంద్రబాబునాయుడు సూచించారు.

## ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా గుంటూరు జిల్లా తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరిన సీఎం చంద్రబాబు, బుధవారం ఉదయం 11 గంటలకు మచిలీపట్నం చేరుకున్నారు. ఏజె కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన హెలిపాడ్‌లో దిగిన సీఎం చంద్రబాబుకు రాష్ట్రమంత్రులు పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ, ఎమ్మెల్యేలు వెనిగళ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్‌రాజా, మండలి బుద్ధప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్, జిల్లా కలెక్టర్ డికె బాలాజీ, ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు,ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు పుష్ప గుచ్ఛాలు, మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.






చైతన్యరథం

# చెత్తపన్ను రద్దు

## కేబినెట్‌లో ప్రతిపాదించి ఆమోదిస్తాం: సీఎం

మచిలీపట్నం (చైతన్య రథం): గత ప్రభుత్వం ప్రజల నెత్తిన బలవంతంగా రుద్దిన చెత్త పన్నును రద్దు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. త్వరలోనే కేబినెట్ సమావేశంలో ప్రతిపాదించి నిర్ణయాన్ని ప్రకటిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. చెత్తపై పన్ను వేశారే తప్ప... చెత్త తొలగించకుండా రాష్ట్రాన్ని చెత్తకుప్ప చేసేశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.



'సమైక్య రాష్ట్రంలో 1998లో క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించాం. ఆ కార్యక్రమం నా మనసుకు దగ్గరగా ఉంటుంది. అందరం ప్రశాంతమైన వాతావరణం కోరుకుంటున్నాం. 2014 అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ ప్రారంభించడం అభినందనీయం. అక్టోబర్ 2న స్వచ్ఛ సేవకులకు అవార్డులిచ్చి, వారిని అభినందించాలని గతంలో ప్రతిపాదించాం. 2015లో మన రాష్ట్రంలో స్వచ్ఛ ఏపీకి శ్రీకారం చుట్టాం. 2019కి ముందు పట్టణాల్లో డివైడర్లకు రంగులువేసి, పార్కులు అభివృద్ధి చేశాము. కానీ 2019లో భూతంవచ్చి వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. ఎక్కడ చూసినా కుప్పలుగా చెత్తను పెట్టారు. చెత్తతో సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. కంపోస్ట్ ఎరువుల తయారుచేసి పంటలకు ఉపయోగించి ఎక్కడా చెత్త కనబడకుండా చేశాం. పట్టణాల్లో 2.43 లక్షల మరుగుదొడ్లు, 8,124 కమ్యూనిటీ టాయిలెట్లు నిర్మించి 110 మున్సిపాలిటీలను ఓడీఎఫ్‌గా ప్రకటించాం. గత పాలకుల నిర్వాకం కారణంగా రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త కుప్పలుగా పడివుంది. 365 రోజుల్లో ఆ చెత్తంతా తొలగించాలని మంత్రి నారాయణను ఆదేశిస్తున్నా. నాడు గ్రామాల్లో 41.50 లక్షల మరుగుదొడ్లు నిర్మించాము. 2018లో ఓడీఎఫ్ రాష్ట్రంగా ప్రకటించాం. 9,538 సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాలను నిర్మించాం. కానీ వాటిని గత ప్రభుత్వం వినియోగించుకోకుండా రంగులు వేసుకుంది. విజయవాడ, గుంటూరులో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేశాం. భవిష్యత్‌లో ఎన్నిప్లాంట్లు అవసరమవుతాయో ఏర్పాటు చేస్తాం. ప్రతి రోజూ విధిగా చెత్తను తొలగిస్తాం. టెక్నాలజీ ఉపయోగించి భవిష్యత్తులో ఎక్కడా చెత్త లేకుండా చేస్తాం. పూడిపోయిన డ్రెయిన్లు డ్రోన్లతో గుర్తించి వదర సమయంలో క్లీన్ చేయిందాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

### మచిలీపట్నంలో...

గాంధీ జయంతి సందర్భంగా మచిలీపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర. అనంతరం విద్యార్థులతో కలిసి స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. చీపురు పట్టి రోడ్లపై పేరుకున్న చెత్తను తొలగించారు. అనంతరం డంపింగ్ యార్డును పరిశీలించారు. డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రికి మంత్రి కొల్లు రవీంద్ర విన్నవించారు.

### మచిలీపట్నంలో...

గాంధీ జయంతి సందర్భంగా మచిలీపట్నంలో నిర్వహించిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబునాయుడు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో, స్కూలు విద్యార్థులతో కలిసి రోడ్లు ఊడ్చిన ముఖ్యమంత్రి. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు.

### ఉండవల్లిలో..

జాతిపిత మహాత్మా గాంధీ, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా ఉండవల్లిలోని సీఎం నివాసంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించిన సీఎం చంద్రబాబు.


















# 2025కి బందరు పోర్టు పూర్తి





- పనులు వేగవంతం చేస్తాం
- అవసరం మేరకు అదనపు భూమినీ ఇస్తాం
- మచిలీపట్నం అభివృద్ధికి పోర్టు దోహదం
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- బందరు పోర్టును పరిశీలించిన సీఎం

మచిలీపట్నం (చైతన్య రథం): బందర్ పోర్టు పనులను 2025 నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. రూ.3,669 కోట్ల అంచనాతో చేపట్టిన పోర్టు పనులు వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మందకొడిగా సాగడంతో 24 శాతం మాత్రమే పూర్తయిందన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నంలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, బందరు పోర్టు పనులను బుధవారం పరిశీలించారు. పనుల పురోగతిపై పోర్టు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'మచిలీపట్నం మంచి సిటీ. బ్రిటిష్‌వారి హయంలో ఓ వెలుగు వెలిగింది. 2025 డిసెంబర్ నాటికి బందరు పోర్టు నిర్మిస్తాం. ఎప్పుడో పూర్తి కావాల్సిన పోర్టు దుర్మార్గుల నిర్లక్ష్యంతో వెనక్కిపోయింది. బందరు నుండి రేపల్లెకు రైల్వే లైను ఏర్పాటుకు చొరవ తీసుకుంటాం. పోర్టు నిర్మాణానికి అవసరమైన మరో 38.32 ఎకరాల భూమిని అందిస్తామని చంద్రబాబు వెల్లడించారు. పోర్టు పనులు పూర్తయితే మొదట నాలుగు బెర్త్‌లు ఏర్పాటవుతాయని, మాస్టర్ ప్లాన్ ప్రకారం 16 బెర్త్‌ల వరకూ ఏర్పాటు చేయవచ్చన్నారు. పోర్టు నిర్మాణం పూర్తయితే మచిలీపట్నం అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, అమరావతి రాజధానికీ పోర్టు దగ్గరగా ఉంటుందన్నారు. అవసరమైన రోడ్లు, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ స్ట్రీమ్ లైన్, నీటి సదుపాయం కల్పిస్తామమని సీఎం చంద్రబాబు ప్రకటించారు. కంటైనర్ పోర్టు కింద ఇంటిగ్రేడ్ చేస్తే తెలంగాణతోపాటు పలు రాష్ట్రాలకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ పోర్టు కోసం ఏళ్ల తరబడి ఉద్యమాలు సాగిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రాధాన్యతను గుర్తించి తాను పోర్టు పనుల ప్రారంభిస్తే.. తర్వాత వచ్చిన పాలకులు విధానాలు మార్చి నిర్లక్ష్యం చేశారన్నారు. తాను కూడా మారిస్తే విధ్వంసం చేసినట్లు అవుతుందని.. పనులను యథావిధిగా కొనసాగిస్తామని సీఎం స్పష్టం చేశారు. పోర్టుకు అనుసంధానంగా పరిశ్రమలు తెస్తామని, బీపీసీఎల్ ఏర్పాటుపైనా త్వరలో క్లారిటీ వస్తుందన్నారు. పోలీస్ ల్యాండ్‌లో కట్టిన వైసీపీ కార్యాలయంపై సమాచారం సేకరించి యాక్షన్ తీసుకుంటామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

వాస్తవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారిక పర్యటనలో పోర్టు పరిశీలన లేదు. ఆబ్కారీ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి విజ్ఞప్తి మేరకు.. పర్యటనలో చిన్న మార్పు చేసుకుని మచిలీపట్టణం పోర్ట్‌కు సీఎం చంద్రబాబు వెళ్లారు. అధికారులు, పోర్ట్ ఇంజినీర్లతో కలిసి మాస్టర్ ప్లాన్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ఆరా తీశారు. ఏయే పనులు ఎంతమేరకు పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనులను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.



ముఖ్యమంత్రి వెంట మంత్రులు పి నారాయణ, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ, ఎమ్మెల్యేలు వెనిగళ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, మండలి బుద్ధప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, అధికారులు, పోర్టు ఇంజనీర్లు ఉన్నారు.

# చంద్రన్న.. మాటంటే మాటే!

## తలారి గంగమ్మ, కవిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం




ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నిరుపేద అశోక్‌కుమార్‌కి రూ.3.8 లక్షల విలువైన పియాగియో అపే ఎలక్ట్రిక్ ఆటోను అందిస్తున్న జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్‌బాబు



ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కవిత భర్త రాముడు వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్‌ఫండ్ కింద లక్ష రూపాయల చెక్కును అందచేస్తున్న జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్‌బాబు

కర్నూలు(చైతన్యరథం): పేదల సేవలో కార్యక్రమం లో భాగంగా రెండు నిరుపేద కుటుంబాలకు ముఖ్య మంత్రి చంద్రబాబు సాయం అందిస్తానని మాటిచ్చారు. మరుసటి రోజుకే ఇచ్చిన హామీని పూర్తిచేశారు. ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు పుచ్చకాయలమడ గ్రామానికి చెందిన తలారి గంగమ్మ కుమారుడు అశోక్ కుమార్‌కు ఎలక్ట్రికల్ ఆటో అందింది. కవిత భర్త వైద్యం ఖర్చుల కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద లక్ష రూపాయల ఆర్థిక సాయం అందింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట నిల బెట్టుకున్నారు. పేదల కష్టాలు నేరుగా చూసి అండగా ఉండడానికే 'పేదల సేవలో' కార్యక్రమం తెచ్చినట్టు మంగళవారం పత్తికొండ మండలం పుచ్చకాయలమడ లో నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు ప్రకటిం చడం తెలిసిందే. పింఛన్ల పంపిణీలో భాగంగా మంగళ వారం పుచ్చకాయలమడ గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకున్నారు. తలారి గంగమ్మ ఇంటికి వెళ్లిన సందర్భంలో చిన్న కుమారుడు అశోక్ పదోతరగతి చదివి అద్దె ఆటో నడుపుతున్నాడని, ఎలక్ట్రి కల్ ఆటో కావాలని గంగమ్మ ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యమంత్రి స్పందించి రేపే ఎలక్ట్రికల్ ఆటో అంద చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాను ఆదేశించారు.

అదే గ్రామానికి చెందిన కవిత తన భర్త రాముడుకి కర్నూలు నగరంలోని అమీలియో ఆసుపత్రిలో నరాల వ్యాధికి సంబంధించి ఆపరేషన్ చేస్తున్నారని ఆర్థికంగా సాయం చేయాలని సీఎంను కోరారు. సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు..కవిత భర్త వైద్య సేవల నిమిత్తం లక్ష రూపాయల చెక్కును ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాకలెక్టర్ రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు బుధవారం కలె క్టరేట్‌లో అశోక్‌కుమార్‌కు రూ.3.8లక్షల విలువ కలిగి న ఎలక్ట్రికల్ ఆటోను,కవితకు లక్షరూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఎమ్మెల్యే శ్యాంబాబు, జిల్లా కలెక్టర్ బాషాకు అశోక్. కవిత కృతజ్ఞతలు తెలిపారు.

గంటల వ్యవధిలో ఎలక్ట్రిక్ ఆటో సమకూర్చడం నమ్మలేకపోతున్నానని అశోక్ వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు ఆటో పంపించడం మాటల్లో చెప్పలేనంత ఆనందం కలుగుతోందని అశోక్ ధన్య వాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు రుణం తీర్చు కోలేమని..తన కష్టాన్ని తీర్చి ముఖ్యమంత్రి తన కుటుం బాన్ని ఆదుకున్నారని, ఆయన చేసిన మేలును తమ కుటుంబం ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటుందని కవిత మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

అశోక్‌కుమార్‌కి ఇచ్చిన పియోగియో అపే కంపెనీ కి చెందిన ఎలక్ట్రిక్ ఆటోలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్‌బాబులు ప్రయాణం చేసి, ఆటోడ్రైవర్ అశోక్‌కుమార్‌కి బోణీగా డబ్బును అదించారు.రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఎపుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే శ్యాంబాబు ఈసందర్భంగా వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో డిఆర్ఓ చిరంజీవి, కర్నూల్ ఆర్డీవో శేషిరెడ్డి, పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, పుచ్చకాయలమాడ గ్రామ పెద్ద సాంబశివారెడ్డి, లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు.

# జోగి రమేష్ బంధువులమంటూ ఎక్స్‌కవేటర్ గుంజుకున్నారు

- ఉద్యోగం పేరుతో రూ.లక్ష వసూలు చేసి మోసం
- నకిలీ దస్తావేజులతో స్థలం కబ్జా
- మంత్రి నారా లోకేష్ 39వరోజు ప్రజాదర్బార్‌లో విన్నపాలు
- అధైర్యపడొద్దు, అండగా ఉంటామంటూ మంత్రి భరోసా



అమరావతి(చైతన్యరథం): ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడ వద్దని "ప్రజాదర్బార్"కు తరలివచ్చిన ప్రజలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న పలువురు ఉండవల్లిలోని నివాసంలో బుధవారం మంత్రి నారా లోకేష్ 39వ రోజు "ప్రజాదర్బార్"కు తరలివచ్చారు. మంత్రిని స్వయంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించిన మంత్రి పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

**మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు**

దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న తన కుమారుడికి పెన్షన్ అందించి ఆదుకోవాలని తాడేపల్లి మహానాడుకు చెందిన జి.రవీందర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండుకాళ్లు పోగొట్టుకున్న తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన వలవీటి ఉష కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

చేనేత కార్మికుడినైన తాను మగ్గం నేస్తూ జీవనం సాగిస్తున్నానని, అయితే ఇటీవల సంభవించిన వరదలకు మగ్గం దెబ్బతిని నష్టపోయానని మంగళగిరి రత్నాల చెరువుకు చెందిన ఎమ్.వీరాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. మగ్గం కోల్పోయిన కార్మికులకు ప్రభుత్వం రూ.25వేల సాయం అందించిందని, అయితే తనది స్టాండ్ మగ్గం కావడంతో పరిహారం అందలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. విచారించి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి సాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ఉద్యోగం పేరుతో లక్ష వసూలు చేసి మోసం చేసిన కురగంటి జాన్ పై తగిన చర్యలు తీసుకోవాలని తాడేపల్లికి చెందిన జ్యోతుల మహేష్ బాబు ఫిర్యాదు చేశారు. నగదు తిరిగి చెల్లించకపోగా భౌతిక దాడులకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఎంబీయే చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని తాడేపల్లి మహానాడుకు చెందిన యందేళి చిన్న చెన్నయ్య కోరారు. పరిశీలించి తగిన ఉద్యోగ అవకాశం కల్పిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

మాజీ మంత్రి జోగి రమేష్ పేరు చెప్పి అద్దె ప్రాతిపదికన తాను ఇచ్చిన ఎక్స్‌కవేటర్‌ను వైసీపీ నేతలు బలవంతంగా స్వాధీనం చేసుకోవడంతో పాటు అద్దె కూడా ఎగ్గొట్టారని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లికి చెందిన తలారి రంగారావు.. మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. వైసీపీ పాలనలో టాటా హిటాచీ ఎక్స్‌కవేటర్‌ను అప్పటి జి.కొండూరు వైసీపీ ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు, ఎంపీటీసీ వేములకొండ సాంబశివరావుకు అద్దెకు ఇచ్చాను. కొంతకాలం బాగానే అద్దె చెల్లించిన సదరు వ్యక్తులు.. అనంతరం అప్పటి మంత్రి జోగి రమేష్ బంధువులమంటూ బెదిరించడంతో పాటు కులం పేరుతో దూషించి ఎక్స్‌కవేటర్‌ను మా నుంచి బలవంతంగా గుంజుకున్నారు. వీరి దురాగతాలు భరించలేక ప్రాణభయంతో ఇల్లు వదిలి పారిపోయాం. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు

మంగళగిరి బైపాస్ వద్ద తాను కొనుగోలు చేసిన 380 చదరపు గజాల స్థలాన్ని నకిలీ దస్తావేజులు సృష్టించి స్థానికంగా ఉండే మాజీ కౌన్సిలర్ పి.శివశంకర్, పోకూరి కమలాకర్, కలకోటి వంశీ కబ్జా చేశారని గుంటూరు భారత్ పేటకు చెందిన ఎమ్.వెంకట వీరాజి.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. పోలీసులకు ఫిర్యాదుచేసినా ఎలాంటి ఫలితం లేదని వాపోయారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

రాష్ట్రంలోని అగరు కులస్థులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు తమ కులాన్ని బీసీ-డి నుంచి బీసీ-బికి మార్చాలని ఉత్తరాంధ్ర అగరు కుల సంక్షేమ సంఘం ప్రతినిధులు.. మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. మూడు జిల్లాల్లో అగరు కులస్థులు ఉన్నారని, దశాబ్దాలుగా ఎన్నో విధాల వెనుకబడిన తమకు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు వైద్యం సాయం అందించి ఆదుకోవాలని గుంటూరు అహ్మద్ నగర్‌కు చెందిన షేక్ షబీరా విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

వైసీపీ పాలనలో నిలిపేసిన దివ్యాంగ పెన్షన్ ను తిరిగి పునరుద్ధరించాలని నంద్యాల జిల్లా శ్రీశైలానికి చెందిన డి.శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు















# పదవికి వన్నె తీసుకురావాలి

## - శాప్ చైర్మన్ రవినాయుడికి భువనమ్మ ఆశీర్వాదాలు



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికారసంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు బుధవారం సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని ఉండవల్లిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రవినాయుడికి శాప్‌చైర్మన్ పదవి రావడం పట్ల భువనమ్మ సంతోషం వ్యక్తం చేశారు. పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు రవినాయుడు చేసిన కృషికి, కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని రవినాయుడిని భువనమ్మ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా భువనమ్మను రవినాయుడు శాలువతో సత్కరించి, కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని జ్ఞాపికగా అందించారు. తన ఆశీర్వాదం తీసుకున్న రవినాయుడితో భువనమ్మ మాట్లాడుతూ.. శాప్ చైర్మన్ పదవికి వన్నె తీసుకురావాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కుగ్రామాల్లో చేయూతనందించేవారు లేక వెనుకబడిపోయిన క్రీడాకారులను వెలికి తీసుకురావాలని, ఈ దేశానికి మంచి క్రీడాకారులను అందించేందుకు శాప్‌తరపున కష్టపడి పని చేయాలని సూచించారు. భువనమ్మ సూచనల మేరకు శాప్ చైర్మన్ పదవిని.. రాష్ట్ర కీర్తి, ప్రతిష్టలను నిలబెట్టేందుకు వినియోగిస్తానని రవినాయుడు తెలిపారు.

# అవ్వాతాతలకు పెద్దకొడుకుగా చంద్రన్న

## -రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి(చైతన్యరథం):కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే 1వ తారీఖున ఇంటి వద్దకే వెళ్లి పెంచిన పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేస్తున్నారని, దీంతో చంద్రన్నే మా పెద్ద కొడుకు అంటూ అవ్వాతాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అదే విధంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ దుకాణాల్లో కేవలం బియ్యం మాత్రమే సరఫరా చేస్తే, నేడు సీఎం చంద్రబాబు హయాంలో రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు పంచదార, కందిపప్పు, నూనె మొదలైనవి అందజేస్తున్నారన్నారు. జగన్ హయాంలో రేషన్ బియ్యాన్ని కూడా పక్కదారి పట్టించి, అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకున్నారని అనగాని దుయ్యబట్టారు. సీఎం చంద్రబాబు నాయుడు పేదల కడుపు నింపుతుంటే.. జగన్ పెద్దల కడుపు నింపారని అనగాని అన్నారు.

గతంలో అవినీతి బురదలో కూరుకుపోయిన ప్రభుత్వం,ప్రజాప్రతినిధుల నుంచి ప్రజలను కాపాడేందుకు వస్తున్నా మీకోసం అంటూ అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు పాదయాత్ర మొదలుపెట్టి బుధవారానికి 12 ఏళ్లు గడిచాయన్నారు. 'వస్తున్నా మీకోసం' పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయింది. ఆ పాదయాత్ర అనంతపురంజిల్లా హిందూపురంలో ప్రారంభమై 208రోజులపాటు 1,253 గ్రామాలు, 162 మండలాలను కలుపుతూ 16జిల్లాల్లో కొనసాగింది. 63ఏళ్ల వయసులో చంద్రబాబు మొత్తం 2,817 కి.మీ నడిచి సరికొత్త చరిత్రను లిఖించారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా విరమించకుండా ముందుకుసాగారు. ప్రజల కష్టాలు తెలుసుకుని చలించిపోయారు.రైతులబాధలు తెలుసుకుని వారికి నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటానని ధైర్యం కల్పించారు. ఎండలను, జోరు వర్షాలను సైతం లెక్క చేయకుండా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. చంద్రబాబునాయుడు చేపట్టిన పాదయాత్రకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. పాదయాత్రలో పేదల రెక్కల, డొక్కల కష్టం తెలుసుకున్న చంద్రబాబు వారి కడుపు నింపడానికి అన్న క్యాంటీన్లను సైతం ప్రారంభించారు. చంద్రన్న దార్శనికతతో రాష్ట్రం మరింత ముందుకు సాగుతుంది. ఐదేళ్ల జగన్ పాలనలో అస్తవ్యస్తమైన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు తిరిగి గాడిలో పెడుతున్నారని మంత్రి అనగాని అన్నారు.

# వరద బాధితులకు దాతల ఆపన్న హస్తం

## - మంత్రి లోకేష్‌కు విరాళాలు అందజేత









అమరావతి(చైతన్యరథం): ఇటీవల సంభవించిన వరదల్లో నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు దాతలు పెద్దఎత్తున స్పందిస్తూనే ఉన్నారు. పలువురు దాతలు బుధవారం రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌ని కలిసి విరాళాలు అందజేశారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, ఆయన అనుచరులు రూ.11,28,100ల చెక్కును మంత్రి లోకేష్‌కు అందించారు. అదేవిధంగా మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రూ. 50,116, మంగళగిరికి చెందిన ప్రముఖులు అందే హరికుమారి రూ.2 లక్షలు, దామర్ల రామారావు రూ.1,01,116 అందజేశారు. దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# వంశధార రెండవ దశ పూర్తి చేస్తాం



- ఎడమ కాలువ ఆధునీకరిస్తాం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు ఉద్ఘాటన
- వంశధార ప్రాజెక్టు రూపశిల్పి సీఆర్ఎం పట్నాయక్ విగ్రహావిష్కరణ

శ్రీకాకుళం(చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా జీవనాడి వంశధార ప్రాజెక్టు రెండవ దశను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పూర్తి చేస్తామని, అలాగే ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువను ఆధునీకరిస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. వంశధార ప్రాజెక్టు రూపశిల్పి స్వర్గీయ సీఆర్ఎం పట్నాయక్, ఇంజనీరింగ్ పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్యల విగ్రహావిష్కరణ సందర్భంగా జిల్లా కేంద్రంలోని వంశధార కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ త్వరలోనే నాగావళి వంశధార నదుల అనుసంధానాన్ని కూడా పూర్తి చేస్తామని, తాను పార్లమెంట్లో ఈ అంశాన్ని ప్రస్తావించానని, వీటిని పూర్తిచేసే బాధ్యత తనపై ఉందని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రపంచ బ్యాంక్ నిధులైనా, కేంద్రం నిధులైనా తీసుకొని వస్తామని పేర్కొన్నారు. నేరడి బ్యారేజీకి సంబంధించి ఒడిశాతో ఉన్న అడ్డంకులను తొలగించేందుకు అవసరమైతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఒడిశా ముఖ్యమంత్రి భేటీ ఏర్పాటుచేసి రెండు రాష్ట్రాల మధ్య ఇబ్బందులు లేకుండా బ్యారేజ్‌ని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. సీఆర్ఎం పట్నాయక్ లాంటి మహోన్నత వ్యక్తి లేకపోతే శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు అనేది కలగానే ఉండేదన్నారు. ఒకరకంగా శ్రీకాకుళం లాంటి జిల్లా వెనుకబడిందని తరచు మనం చెబుతుంటామని, కానీ దేశంలో, ప్రపంచంలో ఎక్కడైనా వెనుకబడిన ప్రాంతాలలో నీటికొరత ఉంటుందని, మన రాష్ట్రంలో కూడా రాయలసీమ లాంటి జిల్లాలు, ఎంతో కొంత నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు. మన జిల్లాలో బ్రహ్మాండమైన నాగావళి, వంశధార లాంటి నదులు ఉన్నాయని అయినప్పటికీ మనం ఇంకా వెనుకబాటుతనం గురించి మాట్లాడుతూనే ఉన్నామని ఆవేదనవ్యక్తం చేశారు. సమర్థవంతమైన నీటిపారుదల వ్యవస్థ వల్లనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సీఆర్ఎం పట్నాయక్ లాంటి ఆణిముత్యాలు అడుగడుగునా మన జిల్లాలో చాలామంది ఉన్నారని, అలాంటి మహనీయుల మార్గదర్శకత్వంలో ముందుకు నడవాలని, నేటి తరానికి కూడా ఆ విలువలు ఎంతో స్ఫూర్తినిస్తాయని తెలిపారు.

కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే వ్యక్తులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. సీఆర్ఎం పట్నాయక్ లేకపోతే వంశధార ప్రాజెక్టు లేదన్నారు. మహాత్మా గాంధీ పుట్టిన రోజు నాడే ఇద్దరు గొప్ప వ్యక్తులు విగ్రహాలను ఆవిష్కరించుకోవడం మర్చిపోలేని విషయం అన్నారు. ఒడిశాతో ఉన్న అభ్యంతరాలను తొలగించి త్వరలోనే నేరడి బ్యారేజీ నిర్మాణాన్ని మొదలు పెడతామని, జిల్లాను అన్నపూర్ణగా తీర్చిదిద్దుతామని మంత్రి చెప్పారు.

ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం శాసన సభ్యుడు గొండు శంకర్, నార్త్‌కోస్ట్ సీఈ సుగుణాకరరావు, వంశధార ఎస్ఈ రాంబాబు, ఏపీటీపీసి చైర్మన్ వజ్జ బాబురావు, డిసిసిబి మాజీ చైర్మన్ డోల జగన్, ఒడిశా విశ్రాంత చీఫ్ ఇంజనీర్ పివి ప్రసాద్,సిఆర్ఎం పట్నాయక్ కుమారుడు సి.ఈశ్వర్ మోహన్, అల్లుడు కల్నల్ పివి. రమణారావు, తదితరులు పాల్గొన్నారు.



# మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

## - చెత్త పన్ను రద్దుపై మంత్రి సవిత హర్షం



అమరావతి(చైతన్యరథం): చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు చేసిన ప్రకటనపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత,జౌళిశాఖల మంత్రి ఎస్. సవిత హర్షం వ్యక్తంచేశారు. ఈమేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ తీసుకున్న తుగ్లక్ నిర్ణయాల్లో చెత్త పన్ను ఒకటన్నారు. పేదల నుంచి కూడా చెత్త పనులు వసూలు చేసిన ఘనుడు జగన్ అని మంత్రి మండిపడ్డారు. దేశం యావత్తూ అవాక్కయ్యేలా చెత్త పన్ను నిర్ణయం తీసుకున్న జగన్... అన్ని రకాల పన్నులు, ఛార్జీలు పెంచి గడిచిన ఐదేళ్లు ప్రజలను పీల్చిపిప్పి చేశారన్నారు. ఆదాయం సృష్టించుకోవడం చేతగాని జగన్... పన్నులు, ఛార్జీల పెంపుతో కాలం నెట్టుకొచ్చారన్నారు. చెత్త పన్ను చెల్లించలేమని ప్రజలుతిరగబడితే...అధికారులతో బెదిరింపులకు దిగారని గుర్తుచేశారు. చివరికి పెన్షన్ల చెల్లింపు లో కూడా చెత్త పన్ను మినహాయించుకుని మిగిలిన నగదును లబ్ధిదారులకు ఇచ్చేవారన్నారు. ఈ విషయం గుర్తించిన సీఎం చంద్రబాబు నాయుడు... ఎన్నికల ముందు చెత్త పన్ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, గాంధీ జయంతి సందర్భంగా చెత్తపన్ను రద్దుచేస్తూ ప్రకటన జారీ చేయడంపై మంత్రి హర్షం వ్యక్తంచేశారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పాలన సాగుతోందన్నారు.చెత్త పన్ను రద్దుతో ప్రజలపై ముఖ్యంగా పేదలపై భారం తప్పుతుందని మంత్రి సవిత ఆ ప్రకటనలో వెల్లడించారు.

చైతన్యరథం

## మహాత్ముని మార్గమే మనకు స్ఫూర్తి

**- మంత్రి లోకేష్ నివాళులు**

అమరావతి(చైతన్యరథం): సత్యం, అహింస ఆయుధాలుగా భారత దేశపు స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత గాంధీజీ జయంతి సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. స్వరాజ్యం సాధించిన బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయడమే మన కర్తవ్యం కావాలని ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు. సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి అని ఉద్ఘాటించారు.



## నిజాయితీకి నిలువెత్తు రూపం మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి

**- మంత్రి లోకేష్ నివాళులు**

అమరావతి(చైతన్యరథం): నిజాయితీకి నిలువెత్తు రూపం, నిబద్ధతకు మారుపేరైన రాజకీయ నేత, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆయనకు నివాళులు అర్పించారు. స్వాతంత్ర సమరయోధుడిగా, ప్రధానిగా శాస్త్రి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

# పారా క్రీడల అభివృద్ధికి చర్యలు



- మంత్రి లోకేష్ హామీ
- పారాఒలంపిక్స్‌లో అద్భుత ప్రతిభ కనబరచిన షేక్ అర్షద్‌కు అభినందన

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పారా క్రీడల అభివృద్ధికి కృషిచేస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లిలోని నివాసంలో ఏఎమ్ఎఫ్ ఫౌండర్ ఆదిత్య మెహతా నేతృత్వంలో పారా క్రీడాకారులు బుధవారం మంత్రి లోకేష్‌ను కలిశారు. ఇటీవల పారిస్‌లో నిర్వహించిన పారాలింపిక్స్‌లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరచిన షేక్ అర్షద్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. రాష్ట్రంలో పారా క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఉపాధికి కేంద్రంగా బందరును తీర్చిదిద్దుతాం

- పర్యాటకాభివృద్ధి, పరిశ్రమలతో అవకాశాలు
- చిరకాల కోరిక పోర్టును త్వరితగతిన పూర్తిచేయాలి
- కేంద్రం, రాష్ట్రం పూర్తి సహకారం అందించాలి
- గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర
- మచిలీపట్నంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం ప్రారంభం



మచిలీపట్నం(చైతన్యరథం): బందరులో ఉన్న మానవవనరులు, సహజ వనరులను ప్రపంచానికి పరిచయం చేసి బందరును ఉపాధికి కేంద్రంగా మార్చాలని ప్రయత్నిస్తున్నామని గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. మచిలీపట్నంలో బుధవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. బందరు వాసుల చిరకాల కోరిక పోర్టును వీలైనంత త్వరగా పూర్తిచేయాలని కోరుతున్నామని తెలిపారు.

కేంద్రం సహకారంతో పర్యాటక అభివృద్ధికి తోడ్పాటు, మత్స్యకారులకు కామన్ డెవలప్‌మెంట్ కేంద్రం, గోల్డ్ కవరింగ్ పరిశ్రమకు ఎంఎస్ఎంఈని జతచేసి యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని.. అందుకు కేంద్రం, రాష్ట్రం సహకారం అందించాలని కోరారు. చారిత్రక నేపథ్యం కలిగిన మచిలీపట్నం కాలక్రమంలో నిర్లక్ష్యానికి గురైందని, అన్న నందమూరి తారకరామారావు చొరవతో బందరుకు తాగునీటి సమస్య తీరిందని తెలిపారు. పెరిగిన జనాభా నేపథ్యంలో మరో రెండు చెరువులు అవసరం ఉందన్నారు. బందరును వేధిస్తున్న మురుగునీటి సమస్యకు ఇప్పుడిప్పుడే శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. డంపింగ్ యార్డును వీలైనంత త్వరగా తరలించాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీ జయంతి రోజున బందరు గడ్డపై స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.

## మహాత్ముడి మార్గమే స్ఫూర్తి

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

అమరావతి(చైతన్యరథం): సత్యం, అహింస ఆయుధాలుగా దేశప్రజల స్వేచ్ఛ, సమాన త్వం కోసం స్వాతంత్ర్యోద్యమాన్ని ముందుండి నడిపిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘనమైన నివాళులర్పిస్తున్నాను. స్వరాజ్యం సాధన అనంతరం సమ సమాజ స్థాపన కోసం బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మనందరి కర్తవ్యం కావాలి. సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గమే మనకు స్ఫూర్తి.

## గాంధీజీ బాటలో పయనిద్దాం

**- మంత్రి కొలుసు పార్థసారథి**

సత్యమే ఆయుధంగా భారతదేశాన్ని దాస్య శృంఖలాల నుంచి విడిపించిన మహాత్మాగాంధీ తరతరాలకు ఆదర్శం. గ్రామస్వరాజ్యంతో బంగారు భారతావనికి ఆయన వేసిన బాటలో అందరం పయనిద్దాం. దేశ ప్రగతికి, స్వర్ణాంధ్ర సాధనకు ప్రతిన పూనుదాం. విశాల భార తదేశానికి విలువలతో కూడిన పునాదులు వేసిన ఆ మహనీయునికి ఇవే మా నివాళులు.

## సమస్త మానవాళికి మార్గదర్శి

**- మంత్రి కందుల దుర్గేష్**

సత్యం, అహింస సిద్ధాంతాలతో స్వరాజ్య స్ఫూర్తిని రగిలించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహాత్మా గాంధీ సమస్త మానవాళికి మార్గదర్శి. ప్రపంచవ్యాప్తంగా శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం చేసిన ఉద్యమాలకు గాంధీ జీవితం, సిద్ధాంతాలు ఒక ప్రేరణ. ఆయన ఆశయాలను ప్రతిరోజూ జీవితంలో పాటిస్తూ సమాజాన్ని మంచి దిశగా నడిపిద్దాం.. గాంధీజీ కన్న కలలను నిజం చేద్దాం. ఇదే ఆ మహాత్ముడికి మనం అందించే ఘనమైన నివాళి.

## విచారణకు సహకరించని జోగి

- కోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తామన్న పోలీసులు
- చంద్రబాబు ఇంటిపై దాడి కేసు

మంగళగిరి(చైతన్యరథం): అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఇంటిపై దాడి కేసుకు సంబంధించి విచారణలో వైసీపీ నేత, మాజీమంత్రి జోగి రమేష్ ఏ మాత్రం సహకరించలేదని పోలీసులు తెలిపారు.

వైసీపీ అధికారంలో ఉండగా చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో జోగి రమేష్ నిందితుడిగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి జోగి రమేష్‌ను మంగళగిరి పోలీసు స్టేషన్‌లో బుధవారం విచారించారు. పోలీసులు సుమారు రెండు గంటల పాటు 27 ప్రశ్నలు అడిగారు. ఏ ప్రశ్నకూ జోగి రమేష్ తిన్నగా బదులివ్వలేదు. చాలా వరకు నాకు తెలియదు.. గుర్తు లేదు అనే సమాధానాలే ఇచ్చారు.

కాగా ఎప్పటిలాగే దర్యాప్తునకు జోగి రమేష్ సహకరించలేదని డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. కొన్ని ప్రశ్నలకు జోగి రమేష్ చెప్పిన సమాధానానికి, అంతకు ముందు విచారణలో ఆయన అనుచరులు చెప్పిన సమాధానానికి పొంతన లేదన్నారు. ఆయన చెప్పిన సమాధానాలు సంతృప్తికరంగా లేవని చెప్పారు. ఈ కేసులో ఇప్పటివరకు 4 పాస్‌పోర్టులు, 8 ఫోన్లు సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. జోగి రమేష్‌ను మరోసారి విచారణకు పిలుస్తామన్నారు. నిందితులు సహకరించట్లేదని కోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తామని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం

- తగిన ప్రతిపాదనలతో ముందుకురావాలి
- ప్రభుత్వ పోర్టల్ ద్వారా వేగంగా అనుమతులు
- ఎన్ఆర్ఐ ఇన్వెస్టర్లకు మంత్రి కొండపల్లి పిలుపు




డల్లాస్/అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్ఆర్ఐలు పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని ఏపీ ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల మంత్రి కొండప ల్లి శ్రీనివాస్ తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన సోమవారం డల్లాస్‌లో ఎన్ఆర్ఐ తెలుగుదేశం ఆధ్వర్యంలో పెట్టుబడి దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో త్వరలోనే ఒక పోర్టల్ ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా పెట్టుబడులు పెట్టే వారు అన్ని రకాల అనుమతులు పొందడం సులభతరం అవుతుందని వెల్లడించారు. ఎన్ఆర్ఐలు తగిన ప్రతిపాదనలతో ముందుకురావాలని పిలుపునిచ్చారు. వారికి కావాల్సిన అన్ని రకాల వసతులు, అనుమతులు వెంటనే ఇచ్చేందు కు ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. ఔత్సాహిక పెట్టుబడిదారులు తమ ప్రతిపాదనలతో ప్రభుత్వాధికారుల చుట్టూ తిరిగే రోజులకు ఈ ప్రభుత్వంలో కాలం చెల్లిందని చెప్పారు. ప్రభుత్వం రూపొందిస్తున్న యాప్‌లో రిజిస్టరు అయిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారులే వర్చువల్ కాల్స్ ద్వారా పెట్టుబడిదారులకు అందుబాటులోకి వస్తారని తెలిపారు. వారితో టచ్‌లో ఉంటూ వారి సందేహాలను నివృత్తి చేస్తూ అన్నిరకాల సహకారం అందిస్తారని వెల్లడించారు. ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, హెల్త్ కేర్ తదితర రంగాల్లో పెట్టుబడు లకు రాష్ట్రం స్వర్గధామం వంటిదని మంత్రి సూచించారు. రాష్ట్రంలో సంవత్సరానికి 50వేల మంది విద్యార్థులకు చివరి సెమిస్టర్ నుంచి ఐటీ శిక్షణ ఇవ్వబో తున్నామని ప్రభుత్వ ప్రణాళికను వివరించారు. ఇందుకోసం ఐబీఎం, ఇతర ఐటీ కంపెనీలతో ఒప్పందాలు కూడా చేసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ సహకా రంతో కెపాసిటీ బిల్డింగ్ సెంటర్లు పెడుతున్నామని వివరించారు. ఎన్ఆర్ఐ టీడీపీ కన్వీనర్ కోమటి జయరాం అధ్యక్షత వహించగా రామకృష్ణ గుళ్లపల్లి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో సుధీర్ చింతమనేని, కె.సి.చేకూరి, రవీంద్ర చిట్టూరి, వినోద్ ఉప్పు, సతీష్ కొమ్మన, కిషోర్ చలసాని, కృష్ణమోహన్ దాసరి తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నలకు అండగా ఉందాం

**- మంత్రి సవిత పిలుపు**

**- గుంటూరులో చేనేత మేళా ప్రారంభించిన మంత్రి**

గుంటూరు(చైతన్యరథం): చేనేత వస్త్రాలు కొనుగోలుచేసి నేతన్నలకు అండగా ఉందామని ప్రజలకు రాష్ట్ర బీసీ సంక్షేమ,చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పిలుపు ఇచ్చారు. గుంటూరు సిద్ధార్థ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్న చేనేత మేళాను మంత్రి సవిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేతల అభివృద్ధికి,సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడిఉన్నారన్నారు. ఈమేళాలో ఏపీతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన నేతన్నలతో 80స్టాళ్లు ఏర్పాటుచేశారు. మంత్రి సవిత ప్రతిస్టాల్ వద్దకు వెళ్లి నేతన్నలను పలుకరించారు. చీరలు,టవల్స్, డోర్ మ్యాట్లు కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గల్లా మాధవి, ప్రిన్సిపల్‌సెక్రటరీ కె.సునీత,చేనేత,జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి, కలెక్టర్ నాగలక్ష్మి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు

చైతన్యరథం

# 'కాల్'నాగుల భరతం పడతాం

- హెూం మంత్రి అనిత స్పష్టీకరణ
- దసరా ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రత
- 'ఫ్రెండ్లీ పోలీసింగ్' ప్రభుత్వ లక్ష్యం
- విజయవాడ వరదల సమయంలో భద్రత బలగాల కృషి ప్రశంసనీయం
- ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్న హెూం మంత్రి



అమరావతి (చైతన్యరథం): దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగని విధంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. బుధవారం విజయవాడ కనకదుర్గమ్మను ఆమె దర్శించుకున్నారు. అనంతరం ఆలయం, ఇంద్రకీలాద్రి చుట్టూ అమ్మవారి భక్తులకోసం చేసిన ఏర్పాట్లను హెూం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల తల్లులు, వృద్ధుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. గతంలో లాగా ప్రజలపట్ల అమర్యాదగా ప్రవర్తించే ఘటనలకు ఆస్కారమివ్వబోమన్నారు. సామాన్య భక్తులకు ఇబ్బంది లేని విధంగా ప్రోటోకాల్ దర్శనాలకు ప్రత్యేక సమయాలను కేటాయించినట్లు తెలిపారు. విజయవాడ వరదల సమయంలో భద్రత బలగాలు మానవత్వంతో స్పందించి సామాన్య ప్రజలను రక్షించిన తీరును హెూంమంత్రి అనిత ప్రశంసించారు.

ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో 6వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హెూంమంత్రి స్పష్టం చేశారు. పటిష్ట బందోబస్తుతో భద్రతను పర్యవేక్షించడం కోసం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో విజయవాడలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. కనకదుర్గమ్మ దర్శనం కోసం రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే సామాన్య భక్తుల రక్షణే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా 500 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రత్యేక ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. డ్రోన్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకుని ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇంద్రకీలాద్రి చుట్టూ పోలీసుల రక్షణ వలయం ఏర్పాటు చేసినట్లు హెూంమంత్రి అనిత పేర్కొన్నారు.

**వడ్డీల పేరుతో వేధిస్తే సహించబోం**

వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెూంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. కిస్తీలకు ముందే వడ్డీ కోతతో పాటు గడువు దాటిందని డబుల్ కిస్తీలు వసూలు చేసే కాల్ మనీ వ్యాపారులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. అధిక వడ్డీ వసూళ్లతో అమాయక ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఈ నేపథ్యంలో ఏలూరు ఎస్పీతో హెూంమంత్రి అనిత మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వడ్డీ వ్యాపారాలపై సీరియస్‌గా చర్యలు తీసుకుంటామన్నారు.

**చంద్రబాబు పాదయాత్రకు 12 ఏళ్లు పూర్తి**

ఏపీ ప్రజల భవితను మార్చడం కోసం 2012లో గాంధీ జయంతి రోజున నేటి ఏపీ ముఖ్యమంత్రి, అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు 'వస్తున్నా మీ కోసం'పేరుతో పాదయాత్ర ప్రారంభించి బుధవారానికి సరిగ్గా 12 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో హెూంమంత్రి వంగలపూడి అనిత ఎక్స్ లో ఆ ఘట్టాన్ని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాలు, 86 నియోజకవర్గాలు, 28పట్టణాలు, 5 నగరాలు, 162 మండలాలు, 1253 గ్రామాలలో మొత్తం 2,817 కిలోమీటర్లు ఎండనకా, వాననకా 63 ఏళ్ల వయసులో అవిశ్రాంతంగా నడిచిన తీరును గుర్తు చేసుకున్నారు. చంద్రబాబు 208 రోజులు పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను మేనిఫెస్టోలో హామీలుగా ప్రకటించి నెరవేర్చడం ఆయన అనుభవానికి, అంకితభావానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.



## దేవీ నవరాత్రి ఉత్సవాలకు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వానం

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం భ్రమరాంబికా దేవి సన్నిధిలో జరుగుతున్న దసరా నవరాత్రి మహెూత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీరామ్ సత్యనారాయణ ఆహ్వానించారు. కనకదుర్గమ్మ, శ్రీశైలం దేవస్థాన ఇఓలు, వేద పండితులతో కలిసి మంత్రి, కమిషనర్ బుధవారం రాజ్ భవన్‌కు వెళ్లి గవర్నర్‌కు ఆహ్వానపత్రికలు గౌరవప్రదంగా ఆహ్వానించారు.



# 'వస్తున్నా మీకోసం' పాదయాత్రకు 12ఏళ్లు పూర్తి

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 63ఏళ్ల వయస్సులో 2012 అక్టోబర్ 2న అనంతపురం జిల్లా, హిందూపురం నుండి ప్రారంభించిన "వస్తున్నా.. మీకోసం" పాదయాత్ర చేపట్టి 12 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం పార్టీ నేతలు వేడుక నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 12 కేజీల కేకును పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ అశోక్‌బాబు కట్ చేశారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ.. 2012లో అరాచక పాలనతో ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు బాసటగా నిలిచేందుకు 63ఏళ్ల వయస్సులో చంద్రబాబు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం 'వస్తున్నా మీకోసం' అనే పాదయాత్ర కార్యక్రమం అన్నారు. కాంగ్రెస్ పాలకుల దుర్మార్గాలతో, కుప్పకూలిన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు, రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు, ప్రజాపాలనను స్థాపించాలనే దృఢ సంకల్పంతో చంద్రబాబు 208 రోజుల పాటు సుదీర్ఘమైన 2,817 కిలోమీటర్ల పాదయాత్రను నిర్వహించారు. వస్తున్నా మీకోసం పాదయాత్రతో రాష్ట్ర ప్రజలను చైతన్యవంతం చేసి, దుర్మార్గపు పాలనకు ముగింపు పలికారు. చంద్రబాబు కష్టానికి ఫలితంగా 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది అదేవిధంగా రాష్ట్ర రాజధాని అమరావతి వర్థిల్లింది. మరోసారి 2024 ఎన్నికల ముందు ఉన్న రాక్షస పాలనకు సైతం చంద్రబాబు నిరంతర కృషి వల్ల ముగింపు పలికి నేడు ప్రజాపాలనను స్థాపించగలిగాం. అప్పట్లో చంద్రబాబు చేసిన పాదయాత్ర ఇప్పటికీ రాష్ట్ర ప్రజల స్మృతుల్లోంచి చెరిగిపోలేదన్నారు. చంద్రబాబు నూరేళ్లు వర్థిల్లేలా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నానన్నారు.

ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ 208 రోజులు పాటు చంద్రబాబు అలుపెరుగని యోధుడిలా మీకోసం పాదయాత్ర నిర్వహించడం ఓ చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోయిందన్నారు. 1,253 గ్రామాలు, 162 మండలాలు, 16 జిల్లాలను కలుపుతూ సాగిన వస్తున్నా. మీకోసం పాదయాత్రను రాష్ట్ర ప్రజలు ఇంకా మరచిపోలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, పార్టీ నాయకులు రెడ్డివారి గురువారెడ్డి, పరుచూరి కృష్ణ, చెన్నుపాటి గాంధీ, హసన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి శాంతి సందేశం అందించిన మహనీయుడు

- మహాత్ముడికి టీడీపీ నేతల నివాళి
- గాంధీ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసలు



అమరావతి (చైతన్యరథం): సత్యమే తన మతమై.. ధర్మమే తన సైన్యమై.. అహింస అనే ఆయుధాన్ని చేతపట్టి.. భారతావనికి బానిస సంకెళ్ల నుంచి విముక్తి కల్పించి స్వేచ్ఛావాయులను అందించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం పార్టీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు ఘన నివాళులు అర్పించారు. అలాగే జై జవాన్.. జై కిసాన్ నినాదంతో దేశం కోసం, దేశ ప్రజలకోసం పాటు పడిన లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా నివాళులు అర్పించారు. సమస్త ప్రపంచానికి శాంతి సందేశం అందించిన మహనీయుడిగా గాంధీజీని కొనియాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శమన్నారు. గాంధీజీ సిద్ధాంతాలు నేటి మానవాళికి ఎంతో ఉపయుక్తమన్నారు. చెడు చూడకు, చెడు వినకు, చెడు మాట్లాడకు అంటూ ఆయన చెప్పిన సూక్తులు సర్వమానవాళికి హితమన్నారు. ప్రపంచంలో హింసకు రెక్కలు వస్తున్నాయని.. యుద్ధాలతో రక్తం ఏరులై పారుతూ ప్రజలు, పిల్లలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. శాంతికాముక దేశమైన భారత్ గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ ప్రపంచ శాంతికి, సౌభ్రాతృత్వం కోసం, విశ్వమానవ కళ్యాణం కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. గాంధీ మహాత్ముడి ఆదర్శాలతో ఏపీలో అరాచకాలను అరికట్టి ప్రజలకు స్వేచ్ఛావాయువులను అందిస్తూ.. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని, బాపూజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని చంద్రబాబు సాకారం చేస్తున్నారన్నారు. సమాజ హితమే తన అభిమతంగా చంద్రబాబు.. గాంధీజీ ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నారని నేతలు కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, జంగా కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, నేతలు చప్పిడి రాజశేఖర్, చెన్నుపాటి గాంధీ, కోటేశ్వరరావు, చలపతిరావు, శైలజ, కృష్ణ, కేంద్ర కార్యాలయ రిసెప్షన్ ఇంచార్జ్ హాజీ హసన్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

- ప్రాయశ్చిత్త దీక్ష విరమణ
- స్వామి వారికి ప్రత్యేక పూజలు
- శ్రీవారి పాదాల చెంత వారాహి డిక్లరేషన్
- మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన కేంద్రం పరిశీలన
- దర్శనానికి ముందు కుమార్తెతో డిక్లరేషన్ ఇప్పించిన పవన్





తిరుమల (చైతన్యరథం): సనాతర ధర్మ పరిరక్షణ కోసం ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుని దీక్ష విరమించారు. ఇటీవల చోటు చేసుకున్న కొన్ని పరిణామాల నేపథ్యంలో సనాతన ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత భుజాలకెత్తుకుని 11 రోజుల పాటు ఆయన ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. మంగళవారం రాత్రికి అలిపిరి నుంచి మెట్ల మార్గం ద్వారా తిరుమల చేరుకున్న పవన్ కళ్యాణ్ బుధవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో తన ఇద్దరు కూతుళ్లు ఆద్య కొణిదెల, పొలెనా అంజలి కొణిదెలతో కలసి మహాద్వారం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి స్వామి వారిని దర్శించుకున్నారు. మూడంచల భద్రతలో ఉన్న పవన్ కళ్యాణ్ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి వెళ్తే సామాన్య భక్తులకు ఇబ్బంది కలుగుతుందని ఆలయ అధికారులు తమ విశిష్ట అధికారాలు ఉపయోగించి మహాద్వార ప్రవేశం చేయించారు. తన ఇద్దరు కుమార్తెలతో స్వామి వారి దర్శనానికి వెళ్లిన పవన్ కళ్యాణ్ ప్రత్యేక పూజలు చేసి వారాహి డిక్లరేషన్‌ని స్వామి వారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. క్యూ లైన్లలో అధికంగా భక్తులు ఉండడంతో కేవలం కొద్ది సమయం మాత్రమే స్వామి వారి సేవలో పాల్గొని వెలుపలికి విచ్చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని శ్రీ రంగనాయకుల మండపంలో వేద పండితులు పవన్ కళ్యాణ్‌కి వేద ఆశీర్వచనం చేసి స్వామి వారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాకు వారాహి డిక్లరేషన్ ప్రతులను పవన్ కళ్యాణ్ చూపించారు.

**భక్తులతో కలిసి అన్నప్రసాద స్వీకరణ**

స్వామి వారి దర్శనం అనంతరం పవన్ కళ్యాణ్ నేరుగా తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్యాన్నదాన కేంద్రాన్ని సందర్శించారు. అన్నదాన కేంద్రంలోనూ ఆలయ అధికారులు పవన్ కళ్యాణ్‌కి స్వాగతం పలికారు. భక్తులకు జరుగుతున్న అన్నదాన సరళిని ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం సామాన్య భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు.

**చిన్న కుమార్తెతో డిక్లరేషన్ ఇప్పించిన పవన్ కళ్యాణ్**

తిరుమల శ్రీవారి దర్శనానికి మొదటి సారి వచ్చిన పవన్ కళ్యాణ్ చిన్న కుమార్తె పొలెనా అంజలీతో ఆయన స్వయంగా డిక్లరేషన్ ఇప్పించారు. కుమార్తె మైనర్ కావడంతో తండ్రిగా పవన్ కళ్యాణ్ డిక్లరేషన్ ఫాంపై సంతకం చేశారు. పొలెనా అంజలి తల్లి అనా లెజినోవా క్రైస్తవం పాటించడంతో పిల్లలు కూడా క్రైస్తవమత సంప్రదాయాల ప్రకారం పెరగడంతో ఆలయ నియమాలను అనుసరించి డిక్లరేషన్ ఇప్పించారు. పలు సందర్భాల్లో తన ఇద్దరు పిల్లలు ఆర్థోడాక్స్ క్రిస్టియన్స్ అన్న విషయాన్ని పవన్ కళ్యాణ్ స్వయంగా వెల్లడించిన విషయం విదితమే. పవన్ కళ్యాణ్‌తో పాటు ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, తిరుపతి, రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, అరవా శ్రీధర్, జనసేన పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తదితరులు స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.



## చంద్రబాబు పాలనలో అభివృద్ధి వైపు రాష్ట్రం పరుగులు

- అడ్డుకునేందుకు జగన్ రెడ్డి కుటిల యత్నాలు
- టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ నూర్



అమరావతి(చైతన్యరథం): సీఎం చంద్రబాబు 100 రోజుల పాలనలో రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి పూర్వ వైభవం వస్తోందని టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ నూర్ అన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించార ని మండిపడ్డారు. జగన్ రెడ్డి వైఖరితో రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు తరలిపోయి యువతకు ఉపాధి దూరమయిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండా జగన్‌రెడ్డి విధ్వంస పాలన సాగించారన్నారు. చంద్రబాబు అధికారంలో వచ్చిన మొదటి రోజు నుంచే పారిశ్రామిక రంగానికి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా పాలనను పరుగులు పెట్టిస్తున్నారన్నారు. జాతీయ,అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు బారులు తీరుతుండటమే అందుకు నిదర్శనం అని చెప్పారు. జగన్ హయాంలో వెళ్లిపోయిన లులు సంస్థ తిరిగి రాష్ట్రంలో పెట్టుబడులు పెడతామని ముందుకు వచ్చిందన్నారు. అదేవిధంగా రాజధాని అమరావతిలో పెట్టుబడులు పెట్టడానికి అనేక సంస్థలు ఉత్సాహం చూపిస్తున్నాయన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో జనం గట్టిగా బుద్ధి చెప్పినప్పటికీ జగన్ రెడ్డి తీరు మార్చుకోకుండా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకునేందుకు కుటిల యత్నాలు చేస్తున్నారని, దీనిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. జగన్ రెడ్డి వైఖరి మార్చుకోకపోతే ఆయనను, ఆయన పార్టీని ప్రజలు భూస్థాపితం చేస్తారని మహమ్మద్ నూర్ స్పష్టం చేశారు.

## పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత

- మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛ భారతావని సాధనకు కృషి చేద్దాం
- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పిలుపు
- స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాకల బీచ్‌లో వ్యర్థాలు తొలగించిన మంత్రి





ఒంగోలు(చైతన్యరథం): మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛ భారతావనిని సాధించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. బుధవారం ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకల బీచ్ లో ఈటీవీ, ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, పలు కళాశాలల విద్యార్థులతో కలిసి మంత్రి బీచ్‌లోని వ్యర్థాలను తొలగించారు. అనంతరం మంత్రి డోలా మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉండగలమన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి సామాజిక బాధ్యత. దేశాన్ని రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతగానో కృషి చేస్తున్నారు. టీడీపీ హయాంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా చెత్త నుండి సంపద సృష్టించాం. ప్రతి గ్రామంలోనూ డంపింగ్ యార్డులు నిర్మించాం. గ్రామాల్లో పరిశుభ్రత, పచ్చదనాన్ని పెంపొందించాం. మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛభారతావనిని సాధించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించిన ఈనాడు, ఈటీవీ సంస్థలను, కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్థులు, పలు కాలేజీల విద్యార్థులను మంత్రి అభినందించారు.

## భవిష్యత్ తరాలకు మహాత్ముడి బోధనలు ఆదర్శం

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నివాళి

డల్లాస్/అమరావతి (చైతన్యరథం): గత వారం రోజులుగా అమెరికాలో తన పర్యటనను విజయవంతంగా కొనసాగిస్తున్న రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా డల్లాస్ లోని గాంధీ విగ్రహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుతో కలిసి స్థానిక తెలుగు సంఘాల ఆధ్వర్యంలో ఈ పర్యటన సాగింది. అహింస, శాంతి ఆయుధంగా స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానేత జాతిపిత మహాత్మా గాంధీ అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను గుర్తు చేసుకొని, భవిష్యత్ తరాలు మహాత్మా గాంధీ బాటలో పయనించాలని మంత్రి పిలుపునిచ్చారు.




## గాంధీ మార్గం నేటికీ స్ఫూర్తిదాయకం

- డల్లాస్‌లో స్పీకర్ అయ్యన్న నివాళి

డల్లాస్/అమరావతి (చైతన్యరథం): అమెరికాలో పర్యటిస్తున్న రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా డల్లాస్‌లోని గాంధీ విగ్రహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనతో పాటు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ప్రపంచ దేశాల్లో సుప్రసిద్ధులని, శాంతి సమానత్వం కోసం ఆయన అహింసా మార్గంలో జరిపిన పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ కోఆర్డినేటర్ కోమటి జయరాం, ఎన్నారై ఇన్వెస్టర్స్ కోఆర్డినేటర్ రామకృష్ణ గుళ్లపల్లి, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణ ద్వారా మంచి జీవితం

◆టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

◆గాంధీ జయంతి సందర్భంగా నెల్లూరు సెంట్రల్ జైల్లో ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం

◆ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి, కలెక్టర్, ఎస్పీ

◆వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి ఖైదీల పనితీరుకు అభినందనలు



నెల్లూరు (చైతన్యరథం): వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా భవిష్యత్తులో మంచి జీవితం ఉంటుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు నగరం బుజబుజ నెల్లూరు సమీపంలోని కేంద్రకారాగారంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జైలు వద్దకు చేరుకున్న ఎంపీకి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్‌తో కలిసి సెంట్రల్ జైలులో నిర్వహిస్తున్న ఖైదీల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఖైదీలు తయారు చేసిన వస్తువులను పరిశీలించి అభినందనలు తెలియజేశారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా జైలులో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. స్వచ్ఛత అనేది ఒక్క రోజుకే పరిమితం కాదని, అది మన జీవితంలో భాగం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం కింద దేశ వ్యాప్తంగా 66 లక్షల మొక్కలు నాటించిందన్నారు. తప్పులు ఎవరూ కావాలని చేయరని, క్షణికావేశంలో అనుకోకుండా కొన్ని జరుగుతుంటాయన్నారు. తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు సాగితేనే మంచి జీవితాన్ని జీవించగలరని తెలిపారు. మనం ఎదగడానికి అనేక అవకాశాలు బయట ఉన్నాయని, ఇక్కడ వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. వీటి ద్వారా బయట ఉత్తమ జీవితం జీవించేందుకు అవకాశం ఉందన్నారు. అదే విధంగా సెంట్రల్ జైలులో ఖైదీల సంక్షేమం కోసం వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని, గత పాతికేళ్లుగా ఖైదీల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామన్నారు. అలాగే ప్రస్తుతం ఖైదీల సౌలభ్యం కోసం రూ.5 లక్షల విలువైన 15 కొత్త టీవీలు అందిస్తున్నామని వివరించారు. జైలులో ఉన్న ఖైదీలందరూ తమకు ఆసక్తి ఉన్న ఏదో ఒక వృత్తి నేర్చుకుంటే జైలు నుంచి విడుదలైన తర్వాత స్వయంగా ఉపాధి పొందవచ్చని జిల్లా కలెక్టర్ వివరించారు. జైలులో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. శిక్షాకాలం పూర్తి అయిన తర్వాత ఖైదీలందరూ సమాజంలో తమ కుటుంబాలతో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు సత్ప్రవర్తనతో జీవించాలని ఎస్పీ కృష్ణ కాంత్ ఆకాంక్షించారు. ఖైదీల సంక్షేమం కోసం ఎప్పుడూ కట్టుబడి ఉంటామని వ్యాఖ్యానించారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని జైల్ సూపరింటెండెంట్ రాజారావ్ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ రాజారావ్, నేతలు కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, మురళి, ఇతర ముఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర ర్యాలీ

పార్వతీపురం (చైతన్యరథం): హిందూ ధర్మాన్ని కాపాడాలని తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను మన్నించాలని కోరుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర జనసైనికులు ర్యాలీ చేపట్టారు. మన ధర్మాన్ని మనం కాపాడాలి అలాగే అన్ని మతస్తులను గౌరవించాల్సిన బాధ్యత ఉందని, వారి మనోభావాలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత ఆంధ్రపై ఉందనిఎమ్మెల్యే అన్నారు. అయినా గతంలో లడ్డులో కల్తీ జరిగిందని, అప్పట్లో జరిగిన కొన్ని తప్పిదాలు సరైంది కాదన్నారు అందుకోసం జనసైనికులు ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా ర్యాలీ చేపట్టారని వారికి పూర్తి



మద్దతు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ బాలాజీకి సత్కారం



ఒంగోలు, చైతన్యరథం: భాగ్యనగర్‌లోని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీని కావలి జవహర్ భారతి కళాశాల మిత్ర బృందం భారీ గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా కావలి జవహర భారతి కళాశాల విద్యార్థి యూనియన్ మాజీ అధ్యక్షులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ షాహల్ హమీద్ మాట్లాడుతూ మా అన్న డాక్టర్ నూకసాని బాలాజీ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కావలి జవహర్ భారతి కళాశాల పూర్వ మిత్రులు కెవివి సత్యనారాయణ స్వామి, కావలి జవహర్ భారతి కళాశాల విద్యార్థి యూనియన్ మాజీ అధ్యక్షులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ షాహల్ హమీద్, ఎం వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఎంపీడీవో గుడ్లూరు, ఎం బాసు, ఎం వెంకటేశ్వర్లు ఒంగోలు, పోలిశెట్టి వెంకట సురేష్ అడ్వకేట్ కావలి, నెల్లూరు జిల్లా మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పెంచల బాబు యాదవ్ , రవీంద్రబాబు మాజీ ఎంపీపీ దుత్తలూరు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో శ్రీ హర్షిణి విద్యా సంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, కొండేపి నియోజకవర్గ జరుగుమల్లి మండల పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలం నుంచి మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, పసుపుగల్లు మాజీ సర్పంచ్ చింతా పిచ్చిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వరగాని పౌల్ చీరాల నియోజకవర్గమునకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్.ఆర్ టెక్స్టైల్ అసోసియేషన్ సభ్యులు సూరత్ సత్యం, కాకపర్తి సుబ్బారావు, ఎం వెంగళరావు, తదితరులు ఉన్నారు.

## జాతిపిత ఆశయ సాధనకు కృషి చేద్దాం

◆టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్

తిరుపతి, చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో బుధవారం జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మన జాతిపిత ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కూడా స్వచ్ఛతాహి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. తిరుపతి నగర పరిశుభ్రతను అభివృద్ధిని గుర్తించి రాష్ట్రపతి అవార్డు మళ్లీ తిరుపతి నగరం పొందాలన్నారు. ఎప్పుడు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు యువత ముందుండాలని విద్యార్థులు మహిళలు తమ వంతు బాధ్యతగా వ్యవహరించడం వారికే సాధ్యమవుతుందని కొనియాడారు . ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహరాచారి పాల్గొన్నారు.



## సమాజంలో గురువుల పాత్ర ఆదర్శం

◆టీడీపీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ సమాజంలో ఉన్నతమైన పాత్రను ఉపాధ్యాయులు పోషిస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా కొత్తపేట కాంతి భారతి పాఠశాలలో రిటైర్డ్ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఉపాధ్యాయులను తన చేతుల మీదుగా సత్కరించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గురువులను సన్మానించడం ఆనందదాయకమని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు అనంతరం క్రాంతిభారతి యాజమాన్యం ఎమ్మెల్యేకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్,బయ్యే రాంబాబు, యల్లమెల్లి జగన్మోహన్, కాశీ ధనరాజు, శీలం సూర్యచంద్రరావు, ముద్రగడ ఫణి, కముజు శ్రీను, కదలి భీమా, చిక్కం బుజ్జి మరియు తదితరులు పాల్గొన్నారు.



## నడిమివంకకు రక్షణ గోడ నిర్మించేలా చర్యలు తీసుకుంటాం

అనంతపురం (చైతన్యరథం): రాప్తాడు నియోజకవర్గం, అనంతపురం రూరల్ మండలం, కక్కలపల్లి కాలనీ పంచాయతీ పరిధిలో ఉన్న నడిమివంకను అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కే పార్థసారథి, రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా నడిమివంకకు రెండువైపులా విస్తరించి ఉన్న ఆదర్శనగర్, సుందరయ్య కాలనీలతో పాటు సుమారు 8 కాలనీల ప్రజలు వరదల సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా కలెక్టర్ దృష్టికి ప్రత్యక్షంగా తీసుకొని వెళ్లి, నడిమివంకను శుభ్రం చేయడంతో పాటు, రక్షణ గోడ ను నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



## సామాజిక సేవ శాంతి, ధర్మ మార్గం అనుసరించాలి

◆గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి ఆశయ సాధనకు కృషి చేద్దాం

◆పారిశుద్ధ్య కార్మికులకు సేవలు అభినందనీయం

◆ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట (చైతన్యరథం): పెద్దలు చూపిన సామాజిక సేవ శాంతి, ధర్మ మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. బుధవారం గాంధీ 155వ జయంతి సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ మున్సిపల్ ఆఫీస్ నందు గల గాంధీజీ విగ్రహానికి ఎమ్మెల్యే తాతయ్య, చైర్మన్ రాఘవేంద్రరావు, మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు నాయకులు, స్థానికులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్రం రావడంలో శాంతి మార్గాన్ని అనుసరించిన గాంధీజీని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆనాడు దేశానికి స్వతంత్ర సమర ఉద్యమాల్లో పాల్గొంటూ, అంటు వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పరిసరాల పరిశుభ్రతపై గాంధీజీ అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్న సంఘటనలు వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, శాంతి, ధర్మ, మార్గాలతో జీవిస్తూ సామాజిక సేవ కార్యక్రమాలలో తన చేతనైనా సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు కోహెన్స్ ప్రతినిధులు ఏర్పాటు చేసిన యూనిఫామ్‌లను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య వారికి అందజేశారు. అదేవిధంగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ సమీపంలో మొక్కలను నాటిన అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో, సచివాలయ సిబ్బందితో కలిసి బస్టాండ్ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు కోహెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ పోరులో ఆస్ట్రేలియాను మట్టికరిపించిన యువ భారత్

**తొలి అనధికార టెస్ట్‌లో అండర్-19 జట్టు విజయం - అర్ధ సెంచరీతో రాణించిన నిఖిల్, నిత్య జే పాండ్య**

చెన్నై వేదికగా ఆస్ట్రేలియా అండర్-19జట్టుతో జరిగిన తొలి అనధికార టెస్టులో యువ భారత జట్టు రెండు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. రెండు టెస్టుల సిరీస్‌ను 1-0తో బోణీ కొట్టింది. 212 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 167 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయినా, గొప్పగా పోరాడి లక్ష్యాన్ని ఛేదించింది. నిఖిల్ (55 నాటౌట్), నిత్య జే పాండ్య (51) అర్ధ శతకాలతో అదరగొట్టారు. ఆసీస్ బౌలర్లలో ఎయిడెన్ ఓకానర్ నాలుగు, విశ్వ రామకుమార్ మూడు వికెట్లు తీశారు.

ఛేదన ఆరంభంలోనే భారత్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఫస్ట్ ఇన్నింగ్స్ రికార్డు సెంచరీ హీరో వైభవ్ సూర్యవంశీ ఒక్క పరుగుకే ఔటయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనర్ సూర్యవంశీ 62 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్లతో 104 పరుగులు చేసిన విషయం తెలిసిందే. ప్రొఫెషనల్ క్రికెట్‌లో సెంచరీ చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా వరల్డ్ రికార్డు నెలకొల్పాడు. సూర్యవంశీ వికెట్ పడిన కాసేపటికే మరో ఓపెనర్ విహాన్ (11) కూడా ఔటయ్యాడు.

ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన నిత్య, కార్తికేయ (35) ఇన్నింగ్స్ చక్కదిద్దారు. వీరిద్దరు మూడో వికెట్‌కు 71 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే ఆస్ట్రేలియా బౌలర్లు పుంజుకుని స్వల్పవ్యవధిలోనే మూడు వికెట్లు పడగొట్టారు. దీంతో యువ భారత్ 113 పరుగులకే అయిదు వికెట్లు కోల్పోయింది.అనంతరం జట్టు బాధ్యతలను నిఖిల్ అందుకున్నాడు.

వికెట్ కీపర్ అభిగ్యాన్ (23)తో 49 పరుగులు, సమర్థ్ నాగరాజు (19)తో 43 పరుగుల కీలక భాగస్వామ్యాల్ని నమోదు చేశాడు. జట్టును విజయతీరాలకు చేర్చాడు. కాగా, ఓవర్‌నైట్ స్కోరు 110/4తో ఇవాళ ఆట ఆరంభించిన ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 214 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ రిలే కింగ్సెల్ (48) టాప్ స్కోరర్. మహ్మద్ ఇనాన్ ఆరు వికెట్లతో చెలరేగాడు. సోహమ్ పట్వర్ధన్ మూడు వికెట్లు తీశాడు.

తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 293 పరుగులకు ఆలౌటైంది. ఎయిడన్ ఒకానర్ (61), రిలే కింగ్సెల్ (53) అర్ధశతకాలు సాధించారు. భారత బౌలర్లలో మహ్మద్ ఇనాన్, సమర్థ్ నాగరాజు చెరో మూడు వికెట్లు, ఆదిత్య రావత్ రెండు వికెట్లు తీశారు. అనంతరం భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో



296 పరుగులు చేసింది. సూర్యవంశీ (104), విహాన్ మల్హోత్రా (76) రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో విశ్వ రామ్‌కుమార్ నాలుగు, థామస్ బ్రౌన్ మూడు వికెట్లు తీశారు.

## డబుల్ సెంచరీతో చెలరేగిన సర్ఫరాజ్ ఖాన్



టీమిండియా బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ డబుల్ సెంచరీ బాదాడు. ఇరానీ కప్ 2024లో భాగంగా రెస్టాఫ్ ఇండియాతో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై తరఫున బరిలోకి దిగిన సర్ఫరాజ్ ద్విశతకంతో చెలరేగాడు. 253 బంతుల్లో డబుల్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. 24 ఫోర్లు, 4 సిక్సర్లతో హోరెత్తించాడు. సర్ఫరాజ్ ధాటికి ముంబై 500 పరుగులను దాటింది.

అయితే డబుల్ సెంచరీ సాధించిన సర్ఫరాజ్ ఖాన్ అరుదైన ఘనతలు అందుకున్నాడు. ఇరానీ కప్‌లో ద్విశతకం బాదిన తొలి ముంబై ప్లేయర్‌గా చరిత్రకెక్కాడు. అంతేగాక కనీసం 4000ం పరుగులు సాధించిన భారత ఆటగాళ్లలో అత్యధిక సగటు సాధించిన రెండో ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. సర్ఫరాజ్ 69.8 సగటుతో పరుగులు సాధిస్తున్నాడు. అగ్రస్థానంలో విజయ్ మర్చంట్ (81.8 సగటు) ఉన్నాడు.

ఈ జాబితాలో విజయ్ మర్చంట్, సర్ఫరాజ్ ఖాన్ తర్వాతి స్థానాల్లో అజయ్ శర్మ (68.7), శాంతాను సుగ్వేకర్ (63.1), విజయ్ హజారె (61.2) ఉన్నారు. కాగా, ఓవర్‌నైట్ స్కోరుతో 237/4 ఇవాళ రెండో రోజు ఆట అరంభించిన ముంబై ఆదిలోనే వికెట్ కోల్పోయింది. సెంచరీ దిశగా సాగుతున్న కెప్టెన్ అజింక్య రహానె 97 పరుగుల వద్ద ఔటయ్యాడు. యశ్ దయాల్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో రహానె-సర్ఫరాజ్ 131 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది.

కాసేపటికే షామ్స్ ములాని (5) కూడా ఔటవ్వడంతో ముంబై స్వల్ప వ్యవధిలోనే రెండు వికెట్లు కోల్పోయింది.అయితే ప్రత్యర్థి జట్టు మ్యాచ్‌పై పట్టు బిగించకుండా సర్ఫరాజ్.. తనుష్ కొటియన్ (64)తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. తనుష్‌తో కలిసి 183 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు. ఈ క్రమంలో 149 బంతుల్లో శతకం సాధించాడు. మరో 104 బంతుల్లో దాన్ని ద్విశతకంగా మలిచాడు.

బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌కు సర్ఫరాజ్ ఖాన్ కూడా ఎంపికైన విషయం తెలిసిందే. అయితే రెండు టెస్టుల్లోనూ తుదిజట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. కేఎల్ రాహుల్‌కు అవకాశం ఇవ్వడంతో అతను బెంచ్‌కే పరిమితమయ్యాడు. మరోవైపు ఇటీవల తన సోదరుడు ముషీర్ ఖాన్ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ప్రాణాపాయం తప్పినప్పటికీ మెడ భాగంలో గాయాలయ్యాయి. అయినా సర్ఫరాజ్ మైదానంలో ఏకాగ్రత కోల్పోకుండా పరుగులతో సత్తాచాటుతుండటం విశేషం.

## ఈసారి ఇద్దరికి 'ఇంపాక్ట్ ఫీల్డర్ ఆఫ్ సిరీస్' అవార్డు



బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను భారత్ 2-0తో కైవసం చేసుకుంది. కాన్పూర్ వేదికగా జరిగిన ఆఖరి టెస్టులో వర్షం కారణంగా దాదాపు రెండున్నర రోజుల ఆట కోల్పోయినప్పటికీ టీమిండియా గొప్పగా పోరాడి మ్యాచ్‌ను గెలుచుకుంది. 173.2 ఓవర్లలో ముగిసిన రెండో టెస్టులో ఏడు వికెట్ల తేడాతో బంగ్లాను చిత్తుగా ఓడించింది. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది నాలుగో చిన్న మ్యాచ్.

వరుణుడు ప్రతాపంతో తొలి రోజు 35 ఓవర్లు మాత్రమే ఆట జరిగిన విషయం తెలిసిందే. రెండో రోజు, మూడో రోజు పూర్తిగా రద్దయింది. నాలుగో రోజు ఆటలో భారత్ అద్భుతంగా ఆడింది. బంగ్లాదేశ్‌ను ఆలౌట్ చేసి విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆధిక్యాన్ని సాధించింది. అయితే బంగ్లాదేశ్ త్వరగా ఆలౌట్ కావడంలో బౌలర్ల కృషితో పాటు ఫీల్డర్ల అబ్బురపరిచే విన్యాసాలు కీలక పాత్ర పోషించాయి.

గాల్లోకి ఎగురుతూ రోహిత్ స్టన్నింగ్ క్యాచ్‌తో లిటన్ దాస్‌ను పెవిలియన్‌కు చేర్చాడు. కాసేపటికే సిరాజ్ అద్భుత రీతిలో వెనక్కి పరిగెడుతూ గాల్లోకి డైవ్ చేస్తూ ఒంటి చేత్తో క్యాచ్ అందుకున్నాడు. ఈ నమ్మశక్యం కాని క్యాచ్‌ను చూసి షకిబ్ సైతం ఆశ్చర్యపోతూ పెవిలియన్‌కు చేరాడు. ఇది మ్యాచ్‌లో భారత్‌ను పైచేయి సాధించడంలో ప్రధాన పాత్ర పోషించాయి. రోహిత్, సిరాజ్‌తో పాటు యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్ కూడా చక్కని క్యాచ్‌లు అందుకున్నారు.

దీంతో టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ సంప్రదాయం ప్రకారం అందించే 'ఇంపాక్ట్ ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్' అవార్డుకు రోహిత్, సిరాజ్, రాహుల్, జైస్వాల్ పోటీపడ్డారు. అయితే టీమిండియా ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్ సిరాజ్-జైస్వాల్‌ను సంయుక్తంగా అవార్డు అందజేశారు. రోహిత్ తన వాచ్‌లా పర్‌ఫెక్ట్‌గా పనిచేస్తూ క్యాచ్‌ను అందుకున్నాడని దిలీప్ అన్నాడు. స్లిప్‌లో రాహుల్, జైస్వాల్ చక్కగా అందుకున్నాడని, సిరాజ్ అద్భుత రీతిలో స్టన్నింగ్ క్యాచ్ పట్టాడని దిలీప్ కొనియాడాడు. అయితే ఈసారి ఈ అవార్డు జైస్వాల్, సిరాజ్‌కు దక్కిందని చెప్పాడు. అనంతరం మెడల్స్‌ను సిరాజ్, జైస్వాల్ ఒకరికొకరు వేసుకున్నారు.

## మీరు పంపిన చుర్మా మా అమ్మను గుర్తు చేసింది..

***నీరజ్‌చోప్రా తల్లికి ప్రధాని మోదీ లేఖ***



భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా తల్లికి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం లేఖ రాశారు. ఆమె ఇంట్లో ప్రత్యేకంగా తయారుచేసి పంపిన చుర్మా ఎంతో రుచికరంగా ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని మోదీ తన కోసం ఇంట్లో తయారుచేసి చుర్మాను తీసుకురావాలని నీరజ్ చోప్రాను కోరిన విషయం తెలిసిందే. మోదీ అభ్యర్థనకు చోప్రా తల్లి సరోజేవి స్పందించి తప్పకుండా చుర్మాను పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో మంగళవారం నీరజ్ చోప్రా ప్రధానిని కలిసి చుర్మాను అందించాడు. ఈ వంటకాన్ని రుచి చూసిన మోదీ సరోజేవికి ధన్యవాదాలు తెలుపుతూ లేఖ రాశారు.

"సరోజేవికి ధన్యవాదాలు. మీరు ఆరోగ్యంగా, క్షేమంగా, సంతోషంగా ఉన్నారని ఆశిస్తున్నాను. నిన్న నీరజ్ చోప్రా కలిసి మీరు పంపిన చుర్మాను అందించారు. నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ చుర్మా గురించి నీరజ్ నాకు చాలాసార్లు చెప్పారు. కానీ, ఇప్పుడు ఆ వంటకాన్ని తిన్న తర్వాత భావోద్వేగానికి లోనయ్యాను. అందుకే స్వయంగా ఈ లేఖను రాస్తున్నా. మీ అపారమైన ప్రేమ, ఆప్యాయతతో తయారుచేసిన ఈ వంటకం నాకు మా అమ్మను గుర్తు చేసింది. తల్లి.. శక్తి, ఆప్యాయత, అంకితభావానికి ప్రతిరూపం. నవరాత్రులు ప్రారంభమయ్యే ఒక రోజు ముందు నాకు ఈ ప్రసాదం లభించడం యాదృచ్ఛికం. నేను నవరాత్రులలో తొమ్మిది రోజులు ఉపవాసం ఉంటాను. ఒకరకంగా చెప్పాలంటే నా ఉపవాస కాలానికి ముందు ఈ చుర్మా నా ప్రధాన ఆహారంగా మారింది. మీరు తయారుచేసిన ఈ ఆహారం రుచి చూశాక.. నీరజ్ చోప్రాకు దేశం కోసం పతకాలు సాధించే శక్తి ఎలా వస్తుందో అర్థమైంది. ఈ చుర్మా నవరాత్రుల సందర్భంగా దేశానికి సేవ చేయడానికి నాకు బలాన్ని ఇస్తుంది. భారత్ను అభివృద్ధి చెందిన దేశంగా చూడాలనే నా సంకల్పాన్ని సాకారం చేసుకోవడానికి మరింత అంకితభావంతో పనిచేస్తానని మీకు, ఈ దేశంలోని మహిళలకు హామీ ఇస్తున్నాను" అని ప్రధాని తన రేఖలో పేర్కొన్నారు.

## పాకిస్థాన్‌పై గెలిచినంత ఈజీ కాదు భారత్‌తో సిరీస్ !

**- బంగ్లాదేశ్ కోచ్**



బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను భారత్ 2-0తో కైవసం చేసుకుంది. కాన్పూర్ వేదికగా జరిగిన ఆఖరి టెస్టులో వర్షం కారణంగా రెండున్నర రోజుల ఆట కోల్పోయినప్పటికీ టీమిండియా గొప్పగా పోరాడి మ్యాచ్‌ను గెలుచుకుంది. 173.2 ఓవర్లలో ముగిసిన రెండో టెస్టులో ఏడు వికెట్ల తేడాతో బంగ్లాను చిత్తుగా ఓడించింది. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది నాలుగో చిన్న మ్యాచ్.

అయితే తమ జట్టు ఓటమిపై బంగ్లాదేశ్ కోచ్ చండికా హతురసింఘ స్పందించాడు. ఓటమి గల కారణాలు వివరిస్తూ టీమిండియాపై ప్రశంసల జల్లు కురిపించాడు. ఇటీవల తమ జట్టు చాలా మెరుగుపడిందని, ఇతర జట్లతో గొప్పగా పోరాడుతున్నామని, కానీ భారత్ వేరే లెవల్‌లో ఉందని హతురసింఘ అన్నాడు. టీమిండియా పూర్తిగా మరో స్థానంలోకి వెళ్లిపోయిందని తెలిపాడు.

భారత తుది జట్టు స్థానంలో తీవ్ర పోటీ ఉంటుందని, భారత్ వ్యవస్థ, సౌకర్యాలు కనిపించకుండానే మెరుగయ్యాని హతురసింఘ అన్నాడు. దీన్ని చూసి తామెంతో నేర్చుకోవాల్సి ఉందని తెలిపాడు. జట్టుగా అభివృద్ధి చెందడమే కాకుండా, కింద ఉన్నవాటిని మెరుగుపర్చుకుంటూ బలమైన పునాది వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొన్నాడు. ఇక పాకిస్థాన్‌ను ఓడించి తాము గాల్లోకి ఏం తేలిపోలేదని, పాక్-భారత్ ఒక్కటి కాదని తమకు తెలుసని అన్నాడు. భారత్‌లో కఠినమైన సవాళ్లు ఎదురవుతాయని ముందే తెలుసని పేర్కొన్నాడు.

పాకిస్థాన్‌ను వాళ్ల సొంతగడ్డపై బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఆత్మవిశ్వాసంతో భారత్ పర్యటనకు బంగ్లాదేశ్ వచ్చింది. బంగ్లా కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో భారత్‌పై టెస్టు సిరీస్ గెలుస్తామని ధీమా కూడా వ్యక్తం చేశాడు. కానీ చిత్తుగా ఓటమిపాలయ్యారు. "మా ప్రదర్శన పరంగా ఓటమి మమ్మల్ని ఎంతో బాధిస్తుంది. భారత్ ఆడిన విధానాన్ని గతంలో ఎన్నడూ చూడలేదు. క్రెడిట్ మొత్తం రోహిత్‌కు, టీమిండియా అప్రోచ్‌కు ఇవ్వాలి"

"భారత్ దూకుడుకు మేం సరిగ్గా స్పందించలేదు. ఈ సిరీస్‌లో మా బ్యాటింగ్ ఎంతో నిరాశపర్చింది. ఐతే మేం పాకిస్థాన్‌ను ఓడించి ఇక్కడకు వచ్చాం. అయితే భారత్‌లో ఉండే సవాళ్లు మాకు తెలుసు. పాక్‌పై గెలిచిన తర్వాత మేం గాల్లో ఏం తేలలేదు. అలాగే ఈ ఫలితం తర్వాత మరింత దిగజారిపోయినట్లు భావించట్లేదు. పాకిస్థాన్‌లో విజయం కోసం ఏం చేశామో మాకు తెలుసు. అలాగే భారత్‌తో ఇక్కడ మేం పోటీపడలేమని మాకు తెలుసు" అని హతురసింఘ పేర్కొన్నాడు.



## మహాత్ముడికి నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ మహాత్ముడికి నివాళులర్పించారు. ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో వారు మహాత్ముడికి అంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు బాపూజీకి నివాళులర్పించారు. ఉప రాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్, లోకసభ స్పీకర్ ఓం బిర్లా, లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఢిల్లీ ఎల్జీ వీకే సక్సేనా, ఢిల్లీ సీఎం అతిశీ రాజ్‌ఘాట్‌ను సందర్శించారు. అంతకుముందు ప్రధాని మోదీ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా మహాత్మా గాంధీని స్మరించుకున్నారు. సత్యం, సామరస్యం, సమానత్వం అనే మూడు సిద్ధాంతాలతోనే మహాత్ముడి జీవితం గడిచిందని తెలిపారు. బాపూజీ ఆదర్శాలు దేశ ప్రజలకు ఎప్పుడూ స్ఫూర్తిని ఇస్తాయని పేర్కొన్నారు.



## పుణేలో కూలిన హెలికాప్టర్ ముగ్గురు దుర్మరణం

పుణే: మహారాష్ట్రలోని పుణె జిల్లాలో బుధవారం ఓ హెలికాప్టర్ కూలిపోయింది. ఆ ప్రమాదంలో ఇద్దరు పైలెట్లు, ఓ ఇంజినీర్ ప్రాణాలు కోల్పోయారు. ఇది ఢిల్లీలోని హెరిటేజ్ ఏవియేషన్ ప్రైవేటు సంస్థకు చెందిన హెలికాప్టర్. ఆక్స్‌ఫర్డ్ కౌంటీ గోల్ఫ్ కోర్సులోని హెలిప్యాడ్ నుంచి ఎగిరిన హెలికాప్టర్ ముంబైలోని జుహుకు వెళ్తున్న సమయంలో కూలింది. బుధవారం ఉదయం 7.40 నిమిషాలకు భవదాన్ ఏరియాలో ఉన్న కొండ ప్రాంతంలో ప్రమాదం జరిగింది. ఆగస్టా హెలికాప్టర్ కూలిన సమయంలో భారీ మంటలు వ్యాపించాయి. ప్రమాదంలో మృతిచెందిన వారిని గిరీశ్ కుమార్, ప్రీతమ్ సింగ్ భరద్వాజ్, పరంజీత్ సింగ్‌గా గుర్తించారు. మంచు కప్పేయడం వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఘటన పట్ల సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.




## రాజస్థాన్‌లో పలు రైల్వేస్టేషన్లకు బాంబు బెదిరింపులు

హనుమాన్‌ఘర్ (రాజస్థాన్): దేశంలో తరచూ బాంబు బెదిరింపులు అధికారులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తాజాగా రాజస్థాన్‌లో పలు రైల్వేస్టేషన్లకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు తనిఖీలు చేపట్టారు. రాజస్థాన్‌లోని హనుమాన్‌ఘర్ జంక్షన్ స్టేషన్ సూపరింటెండెంట్‌కు గుర్తుతెలియని వ్యక్తి ఓ లెటర్ ఇచ్చాడు. ఆ లేఖ జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ పేరుతో ఉంది. అందులో శ్రీరంగానగర్, బికనీర్, జోధ్‌పూర్, కోట, బుందీ, ఉదయపూర్, జైపూర్‌తో సహా పలు స్టేషన్లలో బాంబు దాడులు జరగనున్నాయని పేర్కొన్నారు. వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. బీఎస్ఎఫ్, జీఆర్పీ, ఆర్పీఎఫ్ బలగాలు రైల్వేస్టేషన్లలో తనిఖీలు చేశారు. అయితే ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు వెల్లడించారు. అలాగే జీఆర్పీ పోలీస్ స్టేషన్‌లో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# జార్ఖండ్‌లో రైల్వేట్రాక్ పేల్చివేత

**◆తప్పిన పెను ప్రమాదం**

సాహిబ్‌గంజ్ : ఇటీవల రైలు ప్రమాదాలే లక్ష్యంగా పలువురు దుండగులు దుశ్చర్యలకు పాల్పడుతున్న సంఘటనలు వరుసగా చోటుచేసుకుంటున్నాయి. ఈక్రమంలో బుధవారం జార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్‌లో గుర్తుతెలియని దుండగులు రైల్వేట్రాక్‌ను పేల్చివేశారు. ఈ ఘటనలో ప్రాణ, ఆస్తినష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పేలుడు ఘటనపై విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. పేలుడులో కుట్ర కోణంపై ఆరా తీస్తున్నారు. సాహిబ్‌గంజ్ జిల్లా బర్హెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రంగఘుట్టు గ్రామ సమీపంలోని లాల్మాటియా నుంచి ఫర్కా వెళ్లే ఎంజీఆర్ రైల్వేలైన్‌పై గుర్తుతెలియని దుండగులు పేలుడు పదార్థాలను అమర్చి పేల్చివేశారు. ఈ ఘటనకు కారణాలు స్పష్టంగా తెలియలేదు. బొగ్గు రవాణాకు వినియోగిస్తున్న రైల్ ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చేశారు. ఈ ఘటనలో క్రిమినల్ గ్యాంగ్ ప్రమేయం ఉండవచ్చని అనుమానిస్తున్నట్టు సాహిబ్ గంజ్ ఎస్పీ అమిత్ కుమార్ సింగ్ తెలిపారు. విచారణ చేపట్టినట్టు చెప్పారు. దండగులు పేల్చేసిన రైల్ ట్రాక్ ఇండియన్ రైల్ నెటవర్క్‌కు చెందనది కాదని, ఎన్‌టీపీసీకి చెందినదని చెప్పారు. గోల్డాలోని లాల్‌మిటియా నుంచి పశ్చిమబెంగాల్‌లోని ఫరాక్కాలోని తమ పవర్ స్టేషన్‌కు బొగ్గు రవాణా చేసేందుకు ఈ ట్రాక్‌ను ఎన్‌టీపీ వినియోగిస్తునట్టు చెప్పారు. కాగా, కొందరు దుండగులు రైల్వే ట్రాక్‌ను పేల్చివేయడంతో సుమారు 470 సెంటీమీటర్ల ట్రాక్ దెబ్బతిందని పోలీసులు తెలిపారు. లాల్‌మిటియా నుంచి ఫరక్కా వెళ్లే దారిలోని ఎంజీఆర్ రైల్వే లైన్‌పై ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. ఫోరెన్సిక్ బృందాన్ని కూడా ఘటనా స్థలికి రప్పించి, అన్ని కోణాల్లోంచి విచారమ జరుపుతున్నట్టు అధికారులు తెలిపారు. దుండగులు రైల్వే ట్రాక్‌ను పేల్చివేసిన విషయాన్ని తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో అటుగా వెళ్తున్న పలువురు గ్రామస్థులు గమనించి, ఎన్టీపీసీకి, పోలీసులకు సమాచారం ఇచ్చారు.

ఇటీవల రైలు ట్రాక్‌లపై ఇనుప స్తంభాలు, సిలిండర్లను పెట్టి రైలుకు ముప్పు కలిగించేందుకు కుట్ర చేసిన విషయం తెలిసిందే. తాజాగా ట్రాక్ పేల్చివేయడంతో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ర్యాలీలో కశ్మీర్ ఆజాదీ నినాదాలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్

**◆పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని నివేదిక కోరిన కేంద్రం**

కోల్‌కతా: ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రెనీ వైద్యురాలిపై హత్యాచార ఘటనకు నిరసనగా నిర్వహించిన ర్యాలీలో కశ్మీర్ ఆజాదీ అంటూ నిరసనకారులు నినాదాలు చేయడంపై కేంద్ర ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ ఘటనపై వెంటనే నివేదిక అందజేయాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని బుధవారం కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిరసన ర్యాలీలో 15 నుంచి 20 మంది ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి.

ఈ ఏడాది ఆగస్ట్ 9వ తేదీన పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం జరిగింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో ట్రెయినీ వైద్యురాలికి న్యాయం చేయాలని.. పని ప్రదేశాల్లో తమకు రక్షణ కల్పించాలంటూ వైద్య సిబ్బంది దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. ఆ క్రమంలో కోల్‌కతాలోని జాదవ్‌పూర్ ప్రాంతంలో సైతం వైద్య



సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించింది.

కశ్మీర్‌కు స్వాతంత్ర్యం కావాలి (కశ్మీర్ మంగే ఆజాదీ) అంటూ ఈ ర్యాలీలో పాల్గొన్న నిరసనకారులు బిగ్గరగా నినాదాలు చేశారు. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే అవకాశముందని కోల్‌కతా నగర పోలీసులు భావించారు. దాంతో ఆ వీడియోను పోలీసులు పరిశీలించారు. అనంతరం కశ్మీర్ ఆజాదీ అంటూ నినాదాలు చేసిన వ్యక్తులపై న్యాయ సంహితలోని వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. మరోవైపు ఈ ర్యాలీ నిర్వహకులకు మరికొద్ది రోజుల్లో పోలీసులు సమన్లు జారీ చెయ్యనున్నారని సమాచారం. మరోవైపు ఈ వీడియో వైరల్ కావడంపై మమతా బెనర్జీ ప్రభుత్వం స్పందించింది. భారత్‌లో కశ్మీర్ అంతర్భాగమని ఆ పార్టీ ప్రకటించింది.

## జన్ సురాజ్ పార్టీని అధికారికంగా ప్రారంభించిన ప్రశాంత్ కిషోర్

పాట్నా: ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ క్యాంపెయిన్ చీఫ్ ప్రశాంత్ కిషోర్ అధికారికంగా "జన్ సురాజ్ పార్టీ" ని బుధవారం ప్రారంభించారు. పాట్నాలోని బీహార్ వెటర్నరీ కాలేజీ గ్రౌండ్స్‌లో ఈ సందర్భంగా భారీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జన్ సురాజ్‌ను "జన్ సురాజ్ పార్టీ"గా ఎన్నికల కమిషన్ అధికారికంగా ఈరోజు ఆమోదించిందని ప్రశాంత్ కిషోర్ ప్రకటించారు. రెండు మూడేళ్లుగా జన్ సురాజ్ ప్రచారం సాగిస్తున్నామని, అధికారికంగా ఎప్పుడు పార్టీని తెస్తారంటూ ప్రజలు అడుగుతూ వచ్చారని, అది ఈరోజు సాకారమైందని, అందుకు భగవంతుడికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు.

జన్ సురాజ్ పార్టీ అధికారంలోకి వస్తే బీహార్‌లో మద్యనిషేధాన్ని ఎత్తివేస్తామని పీకే ప్రకటించారు. లిక్కర్‌పై నిషేధం వల్ల ఏటా రూ.20,000 కోట్లు బీహార్‌కు నష్టం వస్తోందని చెప్పారు.బీహార్‌ను ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు రాబోయే పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు అవసరమని చెప్పారు.



## ఢిల్లీలో డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు రూ.2 వేల కోట్ల డ్రగ్స్ సీజ్

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో డ్రగ్స్ ముఠా గుట్టు రట్టయింది. దేశంలోనే అతి పెద్ద డ్రగ్స్ కేసును పోలీసులు ఛేదించారు. ఈ అక్రమ రవాణా వెనుక అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ ముఠా హస్తం ఉన్నట్లు పోలీసులు, అధికారులు అనుమానిస్తున్నారు. సమాచారం మేరకు పోలీసులు దక్షిణ ఢిల్లీలో బుధవారం దాడులు నిర్వహించారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 565 కిలోల కొకైన్ బయటపడింది. బహిరంగ మార్కెట్లో దీని విలువ సుమారు 2 వేల కోట్ల రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఇంత పెద్దఎత్తున కొకైన్ రవాణా చేయడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. దీని వెనుక అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ సిండికేట్ హస్తం ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. ప్రస్తుతం పోలీసులు నిందితులను విచారిస్తున్నారు. ఇటీవల పోలీసులు డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకొని.. ఇద్దరు ఆఫ్ఘన్లను అరెస్టు చేశారు. ఇద్దరి నుంచి 400 గ్రాముల హెరాయిన్, 160 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ముఠా గుట్టు రట్టయ్యింది.



## ఢిల్లీ విమానాశ్రయంలో 26 ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ ఫోన్లు స్వాధీనం

న్యూఢిల్లీ: యాపిల్ సంస్థ ఇటీవల 16 ప్రో మ్యాక్స్ ఫోనను విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ ఫోన్లను అక్రమంగా తీసుకెళు న్న ఓ మహిళను ఢిల్లీ విమానాశ్రయంలో పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి సుమారు 26 ఐ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. తన చేతి బ్యాగులో ఆ మహిళ ఫోన్లను దాచినట్లు గుర్తించారు. టిష్యూ పేపర్లలో పెట్టి మరీ వాటిని ఆమె తీసుకెళ్తోంది. ఐఫోన్ 16 సిరీస్‌లో.. ప్రో మ్యాక్స్ టాప్ మోడల్. ఇంటెలిజెన్స్ ఇచ్చిన సమాచారం ప్రకారం.. హాంగ్‌కాంగ్ నుంచి ఢిల్లీకి ప్రయాణిస్తున్న ఓ మహిళ 26 ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ ఫోన్లను తీసుకొచ్చింది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ విమానాశ్రయంలో ఆమెను పట్టుకున్నారు. ఈ కేసులో మరింత విచారణ చేపడుతున్నారు. స్మగ్లింగ్ చేసిన ఆ ఫోన్లు ఖరీదు సుమారు 37 లక్షలు ఉంటుంది.

## రజనీకాంత్ ఆరోగ్యంపై మోదీ ఆరా

చెన్నై: సూపర్‌స్టార్ రజనీకాంత్ ఆరోగ్యంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. రజనీ భార్య లతతో బుధవారం ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ విషయాన్ని తమిళనాడు బీజేపీ చీఫ్ కే అన్నామలై సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. రజనీకాంత్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ఆయన లత రజనీకాంత్‌తో మాట్లాడారని 'ఎక్స్' పోస్ట్ తెలిపారు. ఆయనకు శస్త్ర చికిత్స జరిగిందని ప్రధానికి తెలిపారని, ఆయన వేగంగా కోలుకోవాలని ప్రధాని ఆకాంక్షించారన్నారు. తలైవర్ ఇటీవల ఆరోగ్య సమస్యలతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్నారు. గుండెకు రక్తం సరఫరా చేసే ప్రధాన రక్తనాళంలో వాపు వచ్చిందని వైద్యులు పేర్కొన్నారు. నాన్ సర్జికల్, ట్రాన్స్ క్యాథెటర్ విధానంలో చికిత్స అందించినట్లు తెలిపారు. వాపు వచ్చిన రక్తనాళంలో స్టైంట్ వేసినట్లు బులిటెన్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, రెండు మూడు రోజుల్లో ఆయన ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యే అవకాశం ఉంది.

# ఇరాన్ ప్రత్యక్ష దాడులతో సర్వత్రా ఆందోళన



హమాస్, హెజ్‌బొల్లాను అంతమొందించడమే లక్ష్యంగా ఆయా ప్రాంతాలపై వరుస దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించడం యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఈ చర్యతో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారగా అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు భగ్గుమన్నాయి. ఈ యుద్ధం ఎటువైపు దారితీస్తుందోననే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. జులైలో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో ఉన్న హమాస్ నేత ఇస్మాయెల్ హనియే బాంబుదాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ చర్య వెనుక ఇజ్రాయెల్ ఉండగా ఇరాన్ ఆగ్రహంతో ఊగిపోయింది.

తమ అతిథిగా ఉన్న హనియే హత్యకు ప్రతీకారం ఉంటుందని ఇరాన్ హెచ్చరిక జారీ చేసింది. తాజాగా ఇరాన్‌కు అత్యంత సన్నిహితుడైన లెబనాన్‌కు చెందిన హెజ్‌బొల్లా అగ్రనేత నస్రల్లాను ఇజ్రాయెల్ వైమానిక దాడిలో హతమార్చింది. ఫలితంగా ఇరాన్ ఆగ్రహం తారస్థాయికి చేరింది. రెండు రోజుల క్రితం యెమెన్‌లోని హూతీల స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడిచేసింది. హమాస్, హెజ్‌బొల్లా, హూతీలు ఇరాన్‌కు అనుకూలవర్గాలు కాగా వారికి ఇరాన్ శిక్షణ ఇస్తోంది. వీటిపై ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్ ప్రతిదాడులకు దిగింది.

***అమెరికా సాయంతో అడ్డుకున్న ఇజ్రాయెల్?***

2024 ఏప్రిల్‌లో సిరియాపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఇరాన్ సైనికాధికారులు చనిపోగా అందుకు ప్రతీకారంగా ఇరాన్ డ్రోన్లు, క్షిపణులతో ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది. అయితే వీటిని అమెరికా సాయంతో ఇజ్రాయెల్ అడ్డుకుంది. తాజాగా తమ అనుకూల దళాల నేతలను చంపడంపై గుర్రుగా ఉన్న ఇరాన్ మరోసారి దాడి చేసింది. గతంలో ఇరాన్ దాడులకు ప్రతిస్పందనగా ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఇరాన్ అణుకేంద్రాల సమీప ప్రాంతాల్లో డ్రోన్లతో దాడులు చేసింది. తాజాగా ఇరాన్ దాడికి ఇజ్రాయెల్ ప్రతిస్పందన ఏ స్థాయిలో ఉంటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

***అణుస్థావరాల ధ్వంసమే ప్రధాన లక్ష్యం!***

తాజా దాడులను తీవ్రంగా ఖండించిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇరాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ముందున్న ఆప్షన్లలో అణుస్థావరాల ధ్వంసం ప్రధానంగా కనిపిస్తోంది. టెహ్రాన్‌కు పశ్చిమ దేశాలతో ఘర్షణకు ఇవే కేంద్రబిందువు. దీంతో ఇరాన్ అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇజ్రాయెల్‌కు అవకాశం లభించినట్లైంది. ఇజ్రాయెల్ మాజీ ప్రధాని నెఫ్తలీ బెన్నెట్ ఇదే విషయాన్ని ఎక్స్‌లో పోస్టు చేశారు.

***ధ్వంసం చేయడమే సరైన పని***

పశ్చిమాసియా ముఖచిత్రం మార్చేందుకు ఇదే అద్భుతమైన అవకాశమన్న ఆయన వ్యూహాల్లో దిట్ట అయిన ఇరాన్ భారీ తప్పు చేసిందని, ఇజ్రాయెల్ ఇప్పుడు కచ్చితంగా ఆ దేశ అణు స్థావరాలు, ప్రధాన విద్యుత్తు కేంద్రాల్ని ధ్వంసం చేయాలని పేర్కొన్నారు. అమెరికా రక్షణశాఖ మాజీ మంత్రి విలియమ్ కోహెన్ కూడా ఇరాన్ అణుస్థావరాలను ధ్వంసం చేయొచ్చని విశ్లేషించారు. డెమోక్రటిక్ పార్టీ ప్రతినిధి జారెడ్ మాస్కోవిట్జ్ కూడా ఇరాన్ అణు కేంద్రాలను ధ్వంసం చేయడమే సరైన పని అని అభిప్రాయపడినట్లు తెలిసింది.

***ఇరాన్ టాప్ లీడర్ ఖమేనీపై గురి***

మరోవైపు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటనను చూస్తే ఐడీఎఫ్ దళాల గురి ఇరాన్ టాప్ లీడర్ ఖమేనీపై ఉన్నట్లు తెలుస్తోంది. నిరంకుశ పాలనను అంతం చేస్తామంటూ రెండురోజుల క్రితం ఆయన వీడియో సందేశం విడుదల చేశారు. మరుసటిరోజే ఇరాన్ క్షిపణులతో దాడి చేయగా పాలకులు తమ ఆత్మరక్షణ శక్తిని, శత్రువులపై ప్రతిదాడి చేసే సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేశారంటూ నెతన్యాహు తీవ్రస్థాయిలో



స్పందించారు. హమాస్, హెజ్‌బొల్లా అగ్రనేతలు తమను తక్కువగా అంచనా వేసి దెబ్బతిన్నారని పేర్కొన్న ఆయన, ఇరాన్ కూడా అలానే చేస్తోందని ధ్వజమెత్తారు. ఇరాన్ నాయకత్వానికి అర్థమయ్యే రీతిలో జవాబు చెబుతామని వ్యాఖ్యానించారు.

***రంగంలోకి అమెరికా***

ఇరాన్‌ను ఆర్థికంగా కుంగదీసేలా ఇజ్రాయెల్ లక్ష్యాలు ఉంటాయని సైనిక నిపుణులు భావిస్తున్నారు. చమురు, గ్యాస్, కమ్యూనికేషన్లు, బ్యాంకింగ్ వంటివి తమ లక్ష్యాలుగా మారతాయని ఐడీఎఫ్ అధికారి ఒకరు పేర్కొన్నారు. టెహ్రాన్ యుద్ధ విమానాలు, క్షిపణి తయారీ కేంద్రాలను కూడా ధ్వంసం చేయొచ్చని చెప్పారు. అటు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఇరాన్‌ను తీవ్రంగా హెచ్చరించారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమైతే అమెరికాతోపాటు పాశ్చాత్య కూటమి రంగంలోకి దిగే అవకాశముంది. యుద్ధం మరిన్ని దేశాలకు విస్తరించే ప్రమాదం ఉంది.

## చర్చలతోనే సమస్యలను పరిష్కరించుకోవాలి: భారత్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో సంబంధిత దేశాలు అన్ని వైపులా నుంచి సంయమనం పాటించాలని భారత్ పిలుపునిచ్చింది. చర్చలు ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేసింది. ఇదిలా ఉండగా లెబనాన్‌పై క్షిపణులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ తాజాగా దక్షిణ గాజాపై దాడులకు దిగింది. ఈ ఘటనలో 51 మంది మరణించారు. మరోవైపు హెజ్‌బొల్లా స్థావరాలు లక్ష్యంగా దాడులు చేస్తున్న ఇజ్రాయెల్, లెబనాన్‌లోని సరిహద్దు గ్రామాలు ఖాళీ చేయిస్తోంది.

ఇరాన్‌కు ప్రయాణాలు వద్దు

పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై తీవ్ర ఆందోళన చెందుతున్నామని భారత్ పేర్కొంది. పౌరుల రక్షణ కోసం మా పిలుపును పునరుద్ఘాటిస్తున్నామని ప్రకటనలో తెలిపింది. సంబంధిత వ్యక్తులందరూ దౌత్యం, చర్చలు ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపింది. అక్కడి భద్రతా పరిస్థిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు చేయొద్దని, దేశ పౌరులకు సూచించింది. ఇరాన్‌లో నివసిస్తున్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలని , సహాయం కోసం టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కోరింది. పశ్చిమాసియాలో యుద్ధం మరింత విస్తరించకూడదని ఆశిస్తున్నట్టు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మరోవైపు దిల్లీలోని ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయం వద్ద భద్రతను పెంచారు.

# ఐరాస చీఫ్‌పై ఆగ్రహించిన ఇజ్రాయెల్

***- తమ దేశంలో అడుగుపెట్టే అర్హత లేదని ప్రకటన***




హెజ్‌బొల్లా, హమాస్ అగ్రనేతలను అంతమొందించిన ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించడం ఆ ప్రాంతంలో అగ్గిరాజేసింది. వీటిని తీవ్రంగా పరిగణిస్తోన్న నెతన్యాహు ప్రభుత్వం.. దీనికి ఇరాన్ తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించింది. ఈ క్రమంలో ఇరాన్ దాడిని ఖండించని వారెవరికైనా తమ దేశంలో అడుగుపెట్టే అర్హత లేదని స్పష్టం చేసిన ఇజ్రాయెల్.. ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్‌ను తమ దేశంలోకి ప్రవేశించకుండా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది.

తమపై ఇరాన్ చేసిన దాడిని ఐరాస్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ఖండించలేదని ఇజ్రాయెల్ విదేశాంగశాఖ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ పేర్కొన్నారు. ఉగ్రవాదులు, రేపిస్టులు, హంతకులకు అండగా నిలుస్తున్నారని. ఐరాస చరిత్రపై ఆయనో మాయని మచ్చ అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గుటెరస్ ఉన్నా.. లేకపోయినా.. ఇజ్రాయెల్ తన పౌరులను రక్షించుకుంటుందని, దేశ గౌరవాన్ని నిలబెట్టుకుంటుందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ఐరాస చీఫ్ గుటెరస్ ను 'పర్సనా నాన్ గ్రాటా'గా ప్రకటించామని పేర్కొంటూ.. ఇజ్రాయెల్లోకి ప్రవేశించకుండా నిషేధిస్తున్నట్లు వెల్లడించారు.

మరోవైపు, క్షిపణులతో ఇరాన్ విరుచుకుపడటంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రంగా స్పందించారు. ఇరాన్ భారీ తప్పిదానికి పాల్పడిందని, తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. తాజాగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వేళ భద్రతా కేబినెట్ సమావేశంలో పాల్గొన్న ఆయన.. ఇరాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అయితే, తమపై చేసిన క్షిపణి దాడి విఫలమైందని.. ప్రపంచంలోనే అత్యంత అధునాతన డిఫెన్స్ వ్యవస్థతోనే ఇది సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా తమకు అండగా నిలిచిన అమెరికాకు నెతన్యాహు ధన్యవాదాలు తెలిపారు.

# న్యూజిలాండ్ వీసా ఫీజు మోత..

## అన్ని రకాల రుసుములను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం



న్యూజిలాండ్ వీసా మరింత ప్రియం అయ్యింది. అన్ని రకాల వీసా రుసుములను పెంచుతూ అక్కడి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చింది. ఇప్పటివరకు ఉన్న ఛార్జీలతో పోలిస్తే దాదాపు 60శాతం పెరిగినట్లు అంచనా. దీంతో విద్య, ఉపాధి, పర్యటన కోసం వెళ్లాలనుకునే వారికి వీసా ప్రాసెసింగ్ ఛార్జీల్లో భారీ పెరుగుదల కనిపించనుంది. భారత్ నుంచి న్యూజిలాండ్ వెళ్లే విద్యార్థులు, నిపుణులు, పర్యటకులపై ఈ భారం పడనుంది.

న్యూజిలాండ్ నిర్ణయంతో విద్యార్థి వీసాల రుసుము భారీగా పెరిగినట్లయ్యింది. ఇప్పటివరకు 188 డాలర్లుగా ఉండగా.. అది ఇప్పుడు 300 డాలర్ల వరకు పెరిగినట్లు అంచనా. అంతేకాకుండా 119 డాలర్లుగా పర్యటన వీసా రుసుము కూడా 188 డాలర్లకు చేరుకున్నట్లు తెలుస్తోంది.

న్యూజిలాండ్ వీసా ప్రాసెసింగ్ ఫీజు పెంపునకు సంబంధించి అక్కడి ప్రభుత్వం ఈ ఆగస్టులోనే ఓ ప్రకటన చేసింది. స్థానికంగా పన్ను చెల్లింపుదారులపై పడే ఆర్థిక భారాన్ని వీసా దరఖాస్తుదారులకు మళ్లించడం ద్వారా మరింత సుస్థిర వ్యవస్థను రూపొందించవచ్చని ఇమ్మిగ్రేషన్ మంత్రి ఎరికా స్టాన్‌ఫోర్డ్ పేర్కొన్నారు.

తమ విభాగానికి స్వీయ నిధులు సమకూర్చుకోవడం ద్వారా మరింత సమర్థవంతంగా ఇమ్మిగ్రేషన్ వ్యవస్థను రూపొందించుకుంటామని ఎరికా స్టాన్‌ఫోర్డ్ అన్నారు. ఈ చర్యల వల్ల వచ్చే నాలుగేళ్లలో 563 మిలియన్ డాలర్ల ప్రజా ధనం అవసరాన్ని తగ్గిస్తుందని చెప్పారు.

### బర్డ్ ఫ్లూ కలకలం..

# వియత్నాంలో 47 పులులు మృత్యువాత!



దక్షిణ వియత్నాంలో బర్డ్ వైరస్ (హెచ్ఎన్1) తీవ్ర కలకలం రేపుతోంది. ఈ వైరస్ బారిన పడి పలు జూలలో 47 పులులు, మూడు సింహాలు, ఒక పాంథర్ మృతిచెందినట్లు అక్కడి అధికారిక మీడియా వెల్లడించింది. ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో ఈ మరణాలు చోటుచేసుకున్నట్టు వియత్నాం న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. లాంగ్ యాన్ ప్రావిన్స్‌లోని ప్రైవేట్ మై క్విన్ సఫారీ పార్క్, హోచి మిన్ సిటీకి సమీపంలోని డాంగ్ నైలోని వూన్ జోయ్ జూలో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. వీటి శాంపిల్స్‌ను నేషనల్ సెంటర్ ఫర్ యానిమల్ హెల్త్ డయాగ్నోసిస్‌కు పంపగా.. హెచ్ఎన్1 టైప్ ఎ రకం కారణంగానే జంతువులు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి.

అయితే, ఈ మరణాలపై స్పందించేందుకు ఆయా జంతు ప్రదర్శనశాలలు నిరాకరించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఈ జంతువులతో దగ్గరగా ఉన్న జూ సిబ్బంది ఎవరికీ శ్వాసకోశ సమస్యలు ఏర్పడలేదని పేర్కొంది. 2004లో కూడా బర్డ్ ఫ్లూ కారణంగా థాయిలాండ్లో ప్రపంచంలోనే అతి పెద్ద బ్రీడింగ్ ఫార్మ్ డజన్లకొద్దీ పులులు మృత్యువాతపడ్డాయి. వియత్నాంలో 2023 చివరి నాటికి మొత్తం 385 పులులు బందిఖానాల్లో ఉన్నట్లు ఎడ్యుకేషన్ ఫర్ నేచర్ వియత్నాం, వన్యప్రాణుల సంరక్షణపై పనిచేసే ఒక ఎన్జీవో పేర్కొంటున్నాయి. 310కి పైగా పులులు ప్రైవేటు ఫారమ్‌లు, జూలలో ఉండగా.. మిగతావి ప్రభుత్వానికి సంబంధించిన కేంద్రాల్లో ఉన్నట్లు నివేదికలు తెలిపాయి. క్షీరదాల్లో ప్రాణాంతక హెచ్ఎన్1తో పాటు పలు ఇన్ఫ్లుయెంజా వైరస్ కేసులు 2022 నుంచి పెరుగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది.